www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable

# పాయింట్

Published From : Vijaywada - Hyderabad - Delhi - Bengaluru
బుధవారం 09, జూలై, 2025 | పేజీలు :12

# బనకచర్లపై చంద్రబాబు మరోసారి కీలక వ్యాఖ్యలు



## శ్రీశైలంలో సీఎం చంద్రబాబు పర్యటన
## రాయలసీమను రతనాల సీమగా మార్చడమే లక్ష్యం
## ఉచిత బస్సుపై క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

**సున్నిపెంట:**
బనకచర్లపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు ఏపీ సీఎం చంద్రబాబు. శ్రీశైలంలో పర్యటించిన ఏపీ సీఎం చంద్రబాబు భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, పండితులు స్వాగతం పలికారు. అనంతరం కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి, ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం సున్నిపెంటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మార్చాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇవాళ తన జీవితంలో ఇది అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. జులై మొదటి వారంలోనే శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారడం శుభపరిణామమని చెప్పారు. జలాలే మన నిజమైన సంపద, సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలన్నారు. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయన్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 200 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రాయలసీమను ఎవరూ కాపాడలేరని చాలామంది అన్నారని, కానీ స్వర్గీయ ఎన్టీఆర్ ఆ పరిస్థితిని మార్చేందుకు నడుం బిగించారని గుర్తుచేశారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చంద్రబాబు స్పష్టం చేశారు. జీడిపల్లికి నీటిని తీసుకెళ్లే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. ఈ నెల 15వ తేదీ నాటికి ఆ ప్రాంతానికి నీరు అందించాలని అధికారులకు లక్ష్యం నిర్దేశించినట్లు వెల్లడించారు. అలాగే, జులై 30 నాటికి కుప్పం, మదనపల్లెకు సాగునీరు చేరాలని ఆదేశించినట్లు తెలిపారు. పోతిరెడ్డిపాడు, గాలేరునగరి, గండికోట వంటి ప్రాజెక్టులను తామే తీసుకువచ్చామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రాయలసీమను పూర్తిగా విస్మరించిందని చంద్రబాబు ఆరోపించారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.68 వేల కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి తన వద్ద స్పష్టమైన బ్లూ ప్రింట్ ఉందని, పోలవరం వల్లే సీమకు నీళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు ప్రాంతాలను పారిశ్రామిక హబ్‌లుగా తీర్చిదిద్దుతామని, దేశంలోనే అత్యుత్తమ రోడ్ల వ్యవస్థను ఈ ప్రాంతంలో నిర్మించామని తెలిపారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలవాలన్నదే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**బనకచర్లపై చంద్రబాబు మరోసారి కీలకవ్యాఖ్యలు**

బనచకర్ల ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి వల్లే రాయలసీమకు సాగునీరు వస్తుందని.. ప్రస్తుతం కృష్ణా డెల్టాకు గోదావరి ద్వారా నీళ్లు ఇస్తున్నామని చెప్పారు. గోదావరి నుంచి 2వేల టీఎంసీలు సముద్రంలోకి వెళుతున్నాయి.. అందులో 200 టీఎంసీలు వాడుకున్నా రాయలసీమలోని అనేక ఎకరాలను సాగులోకి తీసుకురావచ్చని తెలిపారు. తెలంగాణ కూడా గోదావరి నీటిని వాడుకోవచ్చు అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఒక పెద్ద వరమన్న సీఎం.. 2019లో టీడీపీ గెలిచి ఉంటే.. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది అని అన్నారు. గత పాలనలో సీమ ప్రాజెక్టుల కోసం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీ నీవా పనులు వేగవంతం చేశామని చెప్పారు. సాగునీటిలో పేటెంట్ కచ్చితంగా టీడీపీ, ఎన్డీఏ ప్రభుత్వానిదే అని అన్నారు.

**ఉచిత బస్సు జిల్లాలకే పరిమితం- చంద్రబాబు**

రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. అయితే, ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం కేవలం జిల్లా పరిధికి మాత్రమే వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఏ జిల్లాకు చెందిన మహిళలు ఆ జిల్లాలో మాత్రమే ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై స్పష్టత ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్‌ను దేశంలో ఎక్కడా లేని విధంగా పెంచామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో వెయ్యి రూపాయలు పెంచితే, తాము ఒకేసారి ఆ మొత్తాన్ని పెంచామని వివరించారు.



# భద్రాచలం రామాలయం ఈవో రమాదేవిపై దాడి!

**రాములోరి భూముల్లో అక్రమంగా నిర్మాణాలు**
**అడ్డుకున్న ఈవోతోపాటు దేవాలయ సిబ్బందిపై దాడి**
**గ్రామస్తుల దాడిలో సొమ్మసిల్లిన ఈవో రమాదేవి**
**రమాదేవిని ఫోన్‌లో పరామర్శించిన మంత్రి కొండా సురేఖ**
**దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**టీపీఎన్, భద్రాచలం :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం రామాలయం కార్యనిర్వహణ అధికారి (ఈవో) రమాదేవిపై పురుషోత్తపట్నం గ్రామస్తులు దాడి చేశారు. ఈ దాడిలో రమాదేవి సొమ్మసిల్లి పడిపోగా, ఆమెతో పాటు ఆలయ సిబ్బందిపై కూడా గ్రామస్తులు ఇష్టానుసారంగా దాడులు చేశారు.
పురుషోత్తపట్నంలో రాములవారి భూములపై నూతన గృహాలు నిర్మిస్తున్నారనే సమాచారంతో ఈవో రమాదేవి తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. అక్కడ జరిగిన వాగ్వివాదంలో గ్రామస్తులు ఆమెపై దాడి చేశారు. ప్రస్తుతం రమాదేవిని కిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సుమారు 500 మంది గ్రామస్తులు, 30 మంది ఆలయ సిబ్బంది మరియు ఈవోపై దాడి చేసినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా ఎడపాక మండలంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన 1200 ఎకరాల భూములు ఉన్నాయి. ఈ భూములను పురుషోత్తపట్నం గ్రామస్తులు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. అయితే, ఇప్పుడు ఈ భూములు తమవేనని వాదిస్తూ గ్రామస్తులు ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. దీనిని అడ్డుకోవడానికి వెళ్లిన ఈవో రమాదేవిపై దాడి జరిగింది.
ఈ 1200 ఎకరాల భూములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భద్రాచలం మండలం, ఖమ్మం జిల్లాలో ఉండేవి. రాష్ట్ర విభజన తర్వాత ఇవి ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా ఎడపాక మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలోకి వచ్చాయి. గత 40 సంవత్సరాలుగా ఈ భూములను గ్రామస్తులు కౌలుకు తీసుకొని పంటలు పండిస్తున్నారు. అయితే, రాష్ట్ర విభజన తర్వాత టీడీపీ, వైఎస్ఆర్సీపీ ప్రభుత్వాలు ఈ భూములను పట్టించుకోకపోవడంతో, గ్రామస్తులు ఈ భూములు తమవేనని వాదిస్తూ ఇళ్లు కట్టడం, పొలాలు దున్నడం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో సర్వే నంబర్లను తనిఖీ చేస్తే మిగతా 2వ పేజీలో..

# రాజధానిలో పెట్టుబడులు

**అనుమతుల్లో జాప్యం ఉండదు: చంద్రబాబు**
**ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నిర్మాణాలపై ఆయా యజమానులతో సీఎం భేటీ**
**అనుమతుల మంజూరులో ఆలస్యం జరిగితే నేరుగా తనని కలవాలని సూచన**


02



# నేడు ఏపీ కేబినెట్ భేటీ.. కీలక నిర్ణయాలు

**ఇవాళ సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ..**
**సీఆర్డీఏ నిర్ణయాలకు మంత్రిమండలి ఆమోదం తెలిపే ఛాన్స్**
**అమరావతి అభివృద్ధి కోసం మరో 20 వేల ఎకరాల భూసేకరణపై చర్చ..**
**నాలుగు అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం తెలిపే ఛాన్స్..**

**అమరావతి:**
ఇవాళ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. అమరావతి సచివాలయంలో ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం అవుతోంది. ఈ భేటీలో రాజధాని అమరావతిలో 20, 494 ఎకరాల భూ సమీకరణకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. సీఆర్‌డీఏ తీసుకున్న నిర్ణయాలను మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, నాలుగు అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం తెలిపే ఛాన్స్ కూడా ఉంది. రాజధాని నిర్మాణానికి ఇసుక మిగతా 2వ పేజీలో..

# నెల్లూరులో దూషణాల దుమారం.. ముక్తకంఠంతో ఖండించిన నేతలు

**ముక్తకంఠంతో ఖండించిన నేతలు**
**వైసీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డిపై ఎస్పీకి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఫిర్యాదు**
**ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన మంత్రులు**
**మహిళలపై నోరుపారేసుకుంటూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**నెల్లూరు:**
వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపాయి. సోమవారం జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశంలో ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ప్రశాంతిరెడ్డి అనుచరులు ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిని ముట్టడించి దాడికి పాల్పడ్డారు. అయితే తనపై ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సీరియస్‌గా స్పందించారు ప్రశాంతిరెడ్డి. అక్కలాంటి తనపై ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు కరెక్ట్ కాదన్నారు. రాజకీయంగా ఎదుర్కొవాలే తప్పా.. దూషలు సబబు కాదన్నారు. తాను ఎలాంటి దాడులను ప్రోత్సహించడం లేదన్నారు. ప్రసన్న హయాంలో జరిగిన గ్రావెల్ దోపిడి, అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతుంటే మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా సభ్య సమాజం తలదించుకునేలా నోరు పారేసుకున్న ప్రసన్నను మహిళా సమాజం క్షమించదన్నారు. నీ అవినీతి అక్రమాలు ఇక చెల్లవంటూ కోవూరు ప్రజానీకం ఛీకొట్టి శాశ్వతంగా ప్రజా జీవితం నుంచి వెలివేశారన్నారు. ఈసందర్భంగా ప్రసన్నకుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం నెల్లూరు ఎస్పీ ఆఫీసులో జిల్లా అడిషనల్ ఎస్పి సి హెచ్ సౌజన్యను కలిసి ఫిర్యాదు చేశారు ప్రశాంతిరెడ్డి. ప్రసన్నకుమార్ ను అరెస్ట్ చేసి, మిగతా 2వ పేజీలో..





# భద్రాచలం రామాలయం ఈవో రమాదేవిపై దాడి!

మొదటిపేజీ తరువాయి

ఈ భూములు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందినవని డాక్యుమెంట్లు స్పష్టం చేస్తున్నాయి. అయినప్పటికీ, గ్రామస్తులు ఈ భూములను తమ సొంతమని వాదిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈవో రమాదేవి ఈ భూములను ఆలయానికి తిరిగి సమర్పించేందుకు పట్టుదలతో పనిచేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి దాడులు జరిగినప్పటికీ, సరైన సహకారం లేక ఆమె ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఘటనలో 1200 ఎకరాల భూమిలో 900 ఎకరాలు సాగులో ఉండగా, 300 ఎకరాలను గ్రామస్తులు గ్రామంతో కలిపి, అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ భూములను ఆలయానికి తిరిగి ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికీ, గ్రామస్తులు ఈ భూములను తమ సొంతమని వాదిస్తూ ఆలయ ఆస్తులను కాలనీలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు.



తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ ఘటనపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిపై కఠిన శిక్షలు అమలు చేయాలని, లేకపోతే వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. సొమ్మసిల్లి పడిపోయిన ఈవో రమాదేవికి సరైన వైద్యం అందేలా చూడాలని భద్రాచలం ఎమ్మెల్యేకు ఆదేశించారు.

**ఈవోపై దాడిని ఖండిస్తున్నాం..**

"పురుషోత్తమ పట్టణంలో దేవస్థానానికి సంబంధించిన భూ వివాదంలో ఈవో గారు మరియు సిబ్బంది అక్కడికి వెళ్లడం జరిగింది. అక్కడ పరిస్థితులు ఈరోజు వీడియో రూపంలో గానీ ఫోటో రూపంలో గానీ చూడం చాలా బాధాకరం. ఇలాంటి సంఘటనలు అనేకసార్లు జరిగిన కూడా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చర్య తీసుకుని ఇంకొకసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలి."

**దన్నాన తరుణ్ కుమార్**
**హైకోర్టు న్యాయవాది**

# రాజధానిలో పెట్టుబడులు

**అమరావతి:**

రాజధాని అమరావతిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష చేశారు. రాజధానిలో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కార్యాలయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించిన స్థలాల్లో ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీయే అదికారులు, ఆయా సంస్థల అధినేతలు, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఎవరు ఏ సమయంలో తమ నిర్మాణాలు మొదలు పెడతారు.. ఎప్పటికి లోగా పూర్తి చేస్తారనే అంశంలో నేరుగా ఆయా సంస్థల యజమానులతో మాట్లాడి తెలుసుకున్నారు సిఎం చంద్రబాబు. అనుమతుల విషయంలో ఎక్కడా జాప్యం ఉండదని... అలాంటి సమస్య ఏమైనా ఎదురైతే నేరుగా తనను సంప్రదించాలని వారికి సూచించారు సీఎం. అయితే రాజధానిలో స్థలాలు పొందిన వాళ్లు నిర్దేశించిన సమయంలో నిర్మాణాలు మొదలు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. ఏ సందర్భంలోనూ, ఏ కారణంతోనూ జాప్యాన్ని అంగీకరించేది లేదని స్పష్టం చేశారు సీఎం. నెలలో నిర్మాణాలు ప్రారంభిస్తామని చెప్పిన 3 సంస్థలు, రెండు



నెలల్లో పనులు ప్రారంభిస్తామన్న 15 సంస్థలు, 5 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 13 సంస్థలు, 6 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 17 సంస్థల యాజమానులు తెలిపారు. ప్రతి కంపెనీ, సంస్థ ప్రతినిధుల నుంచి ప్రణాళిక తెలుసుకుని, స్పష్టమైన హామీ తీసుకున్నారు సీఎం. ఇప్పటి వరకు రాజధానిలో 72 సంస్థలకు 947 ఎకరాలు కేటాయించింది సీఆర్డీయే. స్థలాలు పొందిన వారిలో స్కూళ్లు, బ్యాంకులు, యూనివర్సిటీలు, హోటళ్లు, హెల్త్ కేర్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, మత సంస్థలు, ఐటీ, టెక్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు.

# నేడు ఏపీ కేబినెట్ భేటీ.. కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి

డీసిల్టేషన్‌కు అనుమతి కేబినెట్ ఇవ్వనుంది. హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌కు ఆమోదం తెలపనుంది మంత్రి మండలి. మఇక, ఏపీ రాజధాని అమరావతిలో అల్లూరి సీతరామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక చిహ్నాలు ఏర్పాటుకు సైతం కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు అమోదం తెలపనుంది. రాష్ట్రంలోని పట్టణాభివృద్ధి సంస్థల పునర్విభజనపై ప్రధానంగా చర్చ జరిగే ఛాన్స్ ఉంది. కొత్తగా రెండు పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటుకు ఆమోదం తెలపనున్నారు. జిల్లా యూనిట్ గా 'ఉడా'లు ఉండేలా కొత్త ఏర్పాటుపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

# ఇడుపులపాయలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి

- **వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు**
- **మిస్ యూ డాడ్.... వైఎస్ జగన్ భావోద్వేగ ట్వీట్**
- **విడివిడిగా జయంతి వేడుకల్లో పాల్గొన్న జగన్, షర్మిల**

**ఇడుపులపాయ:**

దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని ఇడుపులపాయలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, వైఎస్ విజయలక్ష్మి, వైఎస్ కుటుంబ సభ్యులతో పాటు వైసీపీ నేతలు పాల్గొన్నారు. వైఎస్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించేంచారు. వైఎస్సార్ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వైయస్ జగన్ రాకతో ఇడుపులపాయ కోలాహలంగా మారింది. జగన్ ను చూసేందుకు, కరచాలనం చేసేందుకు, ఫోటోలు దిగేందుకు భారీగా అభిమానులు వైఎస్సార్ మాట్ వద్దకు పోటెత్తారు. దీంతో జగన్ వారిని ఆప్యాయంగా పలకరించారు.



**మిస్ యూ డాడ్.... వైఎస్ జగన్ భావోద్వేగం**

వైఎస్ఆర్ జయంతి సందర్భంగా వైఎస్ జగన్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. మిస్ యూ డాడ్ అంటూ ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించిన ఫొటోలను పంచుకున్నారు.

# హైదరాబాద్ లో వైఎస్అర్ మెమోరియల్ ఏర్పాటు చేయాలి షర్మిల

- **వైఎస్ ఆర్ జయంతి వేడుకల్లో షర్మిల**
- **విజయలక్ష్మితో కలిసి కేక్ కట్ చేసిన షర్మిల**

**ఇడుపులపాయ:**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల్లో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాల్గొన్నారు. షర్మిల, విజయమ్మ కలిసి ప్రత్యేకంగా వైఎస్ జయంతి సందర్భంగా కేక్ కూడా కట్ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో వైయస్ విజయమ్మ, డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి, ఇతర కుటుంబ సభ్యులు, పెద్దఎత్తున అభిమానులు పాల్గొన్నారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ



ఉమ్మడి రాష్ట్రానికి సిఎంగా వైఎస్అర్ పని చేసినందున హైదరాబాద్ లోను ఆయన మెమోరియల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎఐసిసి అగ్రనేత సోనియా గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖల ద్వారా విజ్ఞప్తి చేశానని, రేవంత్ రెడ్డి వైఎస్అర్ మెమోరియల్ ఏర్పాటుపై చొరవ చూపాలని కోరారు.



# ఆందోళన వద్దు.. అండగా ఉంటా వైఎస్ జగన్

- **జగన్‌ను కలిసిన ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు**
- **వారం రోజులుగా స్టూడెంట్స్ ఆందోళన**

**కడప:**

కడప పర్యటలో ఉన్న మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను .. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు కలిశారు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (COA) అనుమతి లేకపోవడం, ADCET విడుదలపై వారం రోజులుగా స్టూడెంట్స్ ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇడుపులపాయలో వైఎస్ జగన్‌ను వాళ్లు కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. గడిచిన వారం రోజులుగా యూనివర్శిటీలో ఆందోళన చేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల బాధలు విన్న వైఎస్ జగన్ ఈ సమస్య పరిష్కారానికి తాను తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు మంచి యూనివర్సిటీ కడితే ఈ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు జగన్. వైఎస్సార్సీపీ విద్యార్థులకు అన్ని విధాల అండగా ఉంటుంది వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాధరెడ్డి, మాజీ డిప్యూటి సిఎం అంజాద్ భాష, వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకులు, ఇతర యువజన విభాగాల నేతలు విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లపురెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు మంత్రి సవిత



- **తక్షణమే క్షమాపణ చెప్పాలి**
- **మహిళలను కించపరిచే సంస్కృతి వైసీపీలో ఉంది**
- **ప్రసన్నకుమార్‌రెడ్డిపై మంత్రి సవిత, ఎమ్మెల్యే మాధవిరెడ్డి అగ్రహం**

**కడప:**

కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా ఉన్నాయని, వ్యక్తిగతంగా విమర్శలు చేయడం చాలా బాధకరమని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డిలు ఖండించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి తక్షణం క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కడపలో మీడియాతో మాట్లాడారు. మహిళలను అవమానించి, కించ పరిచే చరిత్ర వైసీపీదేనని, మహిళలను వ్యక్తిగతంగా విమర్శించి సమాజానికి ఎటువంటి సందేశాన్ని ఇస్తున్నారని ప్రశ్నించారు. రాజకీయ విమర్శలు చేయాలి గానీ చిల్లర రాజకీయాల కోసం కించపరిచే వ్యాఖ్యలు చెయ్యడం తగదన్నారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేయడం శోచనీయమన్నారు. వైసీపీ నాయకులకు మహిళలంటే చిన్నచూపని, సాక్షాత్తు జగన్మోహన్రెడ్డి తల్లి విజయమ్మ, సొంత చెల్లెలు షర్మిల, బాబాయ్ కూతురు సునీతలపై దుర్మార్గమైన దుష్ప్రచారాన్ని చేశారని గుర్తుకు చేశారు. సామాజిక మాధ్యమాల వేదికగా వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని విమర్శించారు. మహిళలను ఏ విధంగా గౌరవించాలో వై.ఎస్.జగన్ పార్టీ నేతలకు నేర్పాలని హితవు పలికారు. నల్లపురెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతరెడ్డి విషయంలో చేసిన విమర్శలకు చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని, రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలనే మహిళలకు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిరుత్సా హాన్ని, బాధను కలిగిస్తాయని అన్నారు.

# నెల్లూరులో దూషణల దుమారం

మొదటిపేజీ తరువాయి

కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

**మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు- పవన్ కల్యాణ్**

నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం దారుణమని, ఇలాంటి చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని పవన్‌కల్యాణ్ హెచ్చరించారు. ఈ విషయంపై పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలపై అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడటం వైసీపీ నేతలకు ఒక అలవాటుగా మారిపోయిందన్నారు. ప్రశాంతిరెడ్డి వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమైనవని పేర్కొన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. గతంలో అసెంబ్లీలో వైసీపీ నేతలు ఇలాగే ప్రవర్తించారని, అందుకే ప్రజలు ఎన్నికల్లో వారికి సరైన గుణపాఠం చెప్పారని పవన్ గుర్తుచేశారు. మహిళలను కించపరిచే ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు అందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి రాజకీయాలను రాష్ట్రంలోని మహిళా సమాజం మరోసారి తిప్పికొడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

**ఇది జగన్ జంగిల్ రాజు కాదు- మంత్రి లోకేశ్**

వైసీపీ నాయకులకు మహిళలంటే ఇంత ద్వేష భావమా? అని ధ్వజమెత్తారు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్. పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదని, కనీస ఇంగితజ్ఞానం ఉండాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఆయన మాటలు నేరం, దారుణమని మండిపడ్డారు. తల్లి, చెల్లిని తరిమేసిన అధినేత జగన్‌రెడ్డిని ఆ పార్టీ నేతలు ఆదర్శంగా తీసుకుంటున్నట్టున్నారని విమర్శించారు. మహిళల జోలికి వచ్చినా.. ఆడవారిపై అవాకులు చవాకులు పేలినా ఊరుకునేందుకు ఇది జగన్ జంగిల్ రాజ్ కాదు.. మహిళలకు అండగా నిలిచే ప్రజా ప్రభుత్వమని హెచ్చరించారు మంత్రి లోకేశ్.

**గతంలో నాపై ఇలాగే మాట్లాడారు- హోంమంత్రి అనిత**

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు హోంమంత్రి వంగలపూడి అనిత. ప్రసన్న కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ అధినేత జగన్‌కు ఆమె సూచించారు. మహిళలను అగౌరవపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని, దీనిపై జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో పర్యటించిన హోంమంత్రి.. సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. మహిళా ఎమ్మెల్యేలను మరింత గౌరవించాల్సింది పోయి, ఇలా అనుచితంగా మాట్లాడటం దుర్మార్గం అన్నారు. దమ్ముంటే ఆ వ్యాఖ్యల వీడియోను తన తల్లికి, భార్యకు, బిడ్డకు చూపించాలని ప్రసన్న కుమార్‌కు అనిత సవాల్ విసిరారు. గతంలో తనపై కూడా ప్రసన్న కుమార్ ఇలాగే ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె గుర్తుచేశారు. వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉందన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి మొదలు అనేక మంది నేతలు మహిళలను కించపరిచేలా మాట్లాడారని ఆమె విమర్శించారు. సొంత తల్లిని, చెల్లిని గౌరవించని జగన్‌కు రాజకీయ విలువలు ముఖ్యమా? అని ప్రశ్నించారు. ఈ తరహా వ్యాఖ్యల వల్లే మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు హోంమంత్రి అనిత.

**వైసీపీ నేతలకు ఇదేమీ కొత్తకాదు- మంత్రి నారాయణ**

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు మంత్రి నారాయణ. మహిళ అని కూడా చూడకుండా సంస్కార రహితంగా మాట్లాడడం దారుణమన్నారు. మహిళల పై నోరు పారేసుకోవడం వైసీపీ నేతలకు కొత్తేమి కాదని గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలిపైనే దుర్భాషలాడిన ఉదంతాన్ని నారాయణ గుర్తు చేశారు. పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలిసేందుకు వెళ్లారని షర్మిలపై జగన్ అసభ్యంగా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. వైసీపీ నేతలకు సభ్యతా సంస్కారాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత బాటలోనే మిగిలిన నేతలూ నడుస్తున్నారన్నారని ఫైర్ అయ్యారు. మహిళల పట్ల వైసీపీ నేతలకి ఎలాంటి అభిప్రాయం ఉందో మరోసారి బయటపడిందన్నారు. మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడే వైసీపీ నేతలను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలని పేర్కొన్నారు.



# ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వైఎస్అర్

- **కడప జిల్లా వ్యాప్తంగా దివంగత నేత వైఎస్ఆర్ జయంతి వేడుకలు**
- **వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి**

**కడప:**

దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా అన్నారు. మంగళవారం నగరంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెడ్ పోస్టాఫీసు వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి వీరు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీ యం.వి.రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీఎంబర్స్మెంట్, జలయజ్ఞం ప్రాజెక్టుల నిర్మాణం, సామా జిక పింఛన్ల పెంపు, ఇందిరమ్మ గృహాల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టిన ఘటన వైఎస్ఆర్‌దే అన్నారు. సంక్షేమంతో ప్రజల హృదయాల్లో వైఎస్ఆర్ చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. తండ్రి వైఎస్ బాటలో తనయుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా ప్రజల మనసు చూరగొన్నారని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధి సాధించిందని తెలిపారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంమంత్రి సవిత

- కడప జిల్లాలో మంత్రి సవిత పర్యటన
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జ్ మంత్రి

**కడప:**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. మంగళ వారం కమలాపురం నియోజకవర్గం చెన్నూరు లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నారని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా 4వేల రూపాయలు పింఛను ఎన్టీఆర్ భరోసా కింద వృద్ధులకు వితంతువులకు ప్రతి నెల అందివ్వ డం జరుగుతుందన్నారు. ఒకటవ తేదీ సెలవు రోజు అయినట్లయితే ముందు రోజే ఇంటి వద్దకు వచ్చి పింఛన్ అందజేయడం జరుగుతుందన్నా రు. అలాగే మహిళలకు దీపం 2 పథకం కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని ఇప్పటికే రెండు సిలిండర్ల డబ్బు మహిళల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో 67 లక్షల మందికి తల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 13 వేల రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేశామని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రావడం జరుగుతుందని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరెంటు చార్జీలు పెంచలేదని వచ్చే నాలుగు ఏళ్లలో కరెంటు చార్జీలు పెంచే ప్రసక్తే లేదన్నా రు. పి 4 ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవ డం జరుగుతుందన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని అమరావతి నిర్మాణం సాగు తుందని ఆమె చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందజేసిన స్కూల్ బ్యాగు లపై సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటోలను ముద్రిం చిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు దక్కుతుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, పక్క గృహాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఏడాది పాలనలో తాము చేస్తున్న అభివృద్ధి సంక్షేమంలో ఏమైనా తప్పులు ఉంటే తెలుసుకునేందుకే సుపరిపాల నలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారిపై బస్సు షెల్టర్ లేక పడుతున్న అవస్థల గురించి స్థానికు లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఈ విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారితో చర్చించడం జరిగిందని త్వరలోనే టెండర్లు పిలవడం కూడా జరుగుతుందన్నారు. జాతీయ రహదారులు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున కొంత సమయం పడుతుందని ఆయన చెప్పారు. ని యోజకవర్గం లో ఎన్నడూ లేని విధంగా మురికి కాలువలు సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి, కుంచం రామకృష్ణారెడ్డి, పాలగిరి పెద్ద సుబ్బారెడ్డి. సుదర్శన్ రెడ్డి, తహసిల్దార్ సర స్వతి, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు అన్ని శాఖల అధికారు లు, టిడిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# హాస్పిటల్ సర్వీసుల ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ మంత్రి

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కార్యాలయంలో హాస్పిటల్ సర్వీసుల జిల్లా కోఆ ర్డినేటర్ల ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను ప్రారం భించారు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో జిల్లా స్థాయిలో హాస్పిటల్ సర్వీసులను మెరుగుపరచడం, ఆధునిక పద్ధతులు, జవాబుదారీతనం పెంచే చర్యలు, వైద్య సేవలను అందించడంలో అత్యుత్తమ పద్ధతుల గురించి శిక్షణ అందిస్తారు. ఆరోగ్య సిబ్బంది, రోగుల మధ్య సమ న్వయాన్ని పెంచడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాంమ ని చెప్పారు మంత్రి. జవాబుదారీతనాన్ని పెంచడానికి, సిబ్బంది హాజరును ట్రాక్ చేసేందుకు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ను ప్రవేశపెట్టారు. జిల్లా స్థాయిలో ఆరోగ్య సేవలను మెరుగుపరచడంలో ఈ శిక్షణ కార్యక్రమం కీలకపాత్ర పో షిస్తుందని చెప్పారు.







# వైసీపీ పాలనలో ఆర్టీసీ భ్రష్టు పట్టింది మంత్రి గొట్టిపాటి

- అద్దంకిలో ఐదు కొత్త సర్వీసులను ప్రారంభించిన మంత్రి
- అద్దంకి నుంచి మెట్రో నగరాలకు కొత్త బస్సు సర్వీసులు

**అద్దంకి:**

సామాన్య ప్రజానీకానికి ఆర్టీసీని దగ్గర చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోం దని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రాష్ట్ర వ్యాప్తంగా 1500 కొత్త బస్సులను అందుబాటు లోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అద్దంకి బస్ స్టాండ్ నుంచి తిరుపతికి ఒక ఎక్స్ ప్రెస్ సర్వీస్, శ్రీశైలానికి రెండు ఎక్స్ ప్రెస్ సర్వీసులు, హైదరాబా ద్ కు 2 సూపర్ లగ్జరీ సర్వీసులతో కలిపి మొత్తం ఐదు బస్సులను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలిపి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అద్దంకి డిపోకు మొత్తం 20 కొత్త బస్ లు కేటాయించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇప్పటి వరకు 7 బస్సులు నియోజకవర్గం ప్రజ లకు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. మిగిలినవి కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. అదే విధంగా అద్దంకి బస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి మంత్రి రాం ప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఈ మేరకు స్పష్టం చేశారు. దీనితో అద్దంకి నుంచి హై దరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్లే సర్వీసులకు ఏసీ బస్సులను కేటాయించాలని రవాణ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్ర యాణికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

**జగన్ పాలనలో వ్యవస్థలన్నీ సర్వనాశనం**

గత ఐదేళ్లలో ఒక్క కొత్త బస్సునూ కొనుగోలు చేయని వైసీపీ ప్రభుత్వం... ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని మోసపూరిత దొంగ మాటలతో ఉద్యోగుల ఓట్లు వేయించుకుందని మంత్రి గొట్టిపా టి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ చర్యలతో ఉద్యోగు లు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. ఆర్టీసీ తో పాటు రాష్ట్రంలోని అన్ని వ్యవస్థల్నీ వైసీపీ నేతలు నాశనం చేశారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తు న్నామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. చంద్రబాబు నాయుడు అన్ని వ్యవస్థల్నీ గాడిలో పెడుతున్నారని బస్సుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రవాణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే... ఆర్టీసీని కూడా ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకు వస్తున్నారని తెలిపారు. ఆగస్ట్ 15వ తేది నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సేవలను అమలు చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికీ... పల్లె బస్సుల నుంచి హైటెక్ బస్సుల వరకు అందుబాటు లోకి తీసుకొచ్చామని చెప్పారు. అనంతరం బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... 2006లో తాను ఆర్టీసీ ఎండీగా విధులు నిర్వహించే సమయంలో ఆర్టీసీని ప్రజలకు మరింత దగ్గర చేసే పల్లె వెలుగు సర్వీసులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. అద్దంకి నుంచి మెట్రో నగరాలకు ఏసీ సర్వీసులను అందుబాటులోకి తీసుకు వస్తే... అద్దంకి పరిసర ప్రాంత వాసులకు ఉపయోగంగా ఉంటుందని, దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని రవాణ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు...**

ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందుతుందని మంత్రులు గొ ట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ కృష్ణ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. బాపట్ల ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మంగళవారం నాడు 53 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ ఓ సీలను పంపిణీ చేశారు. మెప్మా మహిళలకు ట్యాబ్ లను కూడా అందజేశారు. కలెక్టర్ వెంకట మురళితో పాటు పలువురు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి ఎంపీ పురంధేశ్వరి

- రాజమండ్రిలో దిశా సమావేశం
- సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి, బత్తుల హాజరు

**రాజమండ్రి:**




కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకా లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి. కేంద్రప్రభు త్వ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందేలా చూడాలని అధికారులకు సూచించారు. మం గళవారం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన తూర్పుగోదా వరి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల స్థితిగతులను తెలుసుకోవడానికి, అమలులో ఉన్న లోటుపాట్ల ను సరిదిద్ది పథకాలను మరింత సమర్థవంతం గా అమలు చేసేలా ఈ సమావేశం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. సమావేశంలో సమీక్షా చేసిన వాటిపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడా నికి దిశ కమిటీ సమావేశం దోహదం చేస్తుం దని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఆయా పథకాల అమలు ఎలా జరుగుతుందో ప్రజా ప్రతినిధుల కు అవగాహన ఉంటుంది కనుక వారిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసినట్లు అవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఎం జీఎన్ఆర్ఇజీఎస్, ఘన వ్యర్థాల నిర్వహణ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, ఫసల్ బీమా యోజన, పింఛన్లు, గృహ నిర్మాణం, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం, పీఎం సూర్య ఘర్ పథకాలపై ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృ ష్ణ, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తో కలసి అధికా రులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా, నమోదైన లబ్ధి దారుల సంఖ్య, ఇప్పటివరకు జరిగిన పురోగతి ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధుల అభిప్రాయా లను తెలుసుకొని పథక లోపాలను సరిదిద్దడానికి, సమర్థంగా అమలు చేయడానికి సూచనలు చేశారు. ఇందులో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథక పని దినాలను పెంచాలని, డ్రైయిన్ ల నిర్మాణం అంచనా వ్యయాన్ని లక్ష రూపాయల నుంచి పది లక్షలకు పెంచాలని, రహదారుల వెడల్పును పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కో రనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థలకు ఎన్ని కలు జరగకపోవడం వల్ల 15 ఆర్థిక సంఘం నిధులు అందడం లేదని, అమృత్ పథకంలోని ఈ నిబంధన నుంచి రాష్ట్రాన్ని మినహాయించా లని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. గత ప్ర భుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్ పనులు సక్రమంగా జరగలేదని వీటిపై విచారణ జర పాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు చెప్పారు. ఆయిల్ ఫామ్ యంత్రాలను అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు సర్టిఫికేషన్ ఇవ్వాలని చెప్పారు. వీటికి మెరుగైన ధర లభించడం కోసం జిల్లాలో ని ఈనామ్ తో అనుసంధానించాలని చెప్పారు. విజయవాడలోని కొబ్బరిబోర్డు కార్యాలయాన్ని రాజమండ్రి లేదా అమలాపురానికి తరలిం చాలన్నారు. పసల్ బీమా యోజన వర్తించే పంటలలో పొగాకును కూడా నోటిఫై చేయాలని కేంద్రానికి సిఫారసు చేయనున్నట్లు తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్, సిజేరియన్లు వంటి మహిళా ఆరోగ్య అంశాలపై క్యాంపెయిన్ నిర్వహించా లన్నారు. క్షయ వ్యాధి నియంత్రణ కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రతి ఒక్కరూ ఒక టి. బి. రోగిని దత్తత తీసుకోవాలన్నారు. "నిక్షయ మిత్ర"గా ఒక టీబీ పేషెంట్ ను దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. పథకాలు అమలు సమయంలో తప్పక పాటిం చాలని, ప్రజా ప్రతినిధులను విస్మరించవద్దని అధి కారులకు సూచించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ... శాసనసభ సమావేశాల కంటే జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ సంఘం సమావేశం అత్యంత కీలకమైందన్నారు. విజ్జే శ్వరం గ్రామంలో గతంలో నాటిన చెట్ల నుంచి లక్ష రూపాయల ఆదాయం వస్తోందని, మిగిలిన చోట్ల పర్యవేక్షణ లేక మొక్కలు చనిపోయాయని చెప్పారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో మస్టర్ వేసే పద్ధతిలో దుర్వినియోగం జరుగుతోందని, దీనిని నివారించాలని, ఆడిటింగ్ మరింత పటిష్టంగా ఉండాలని అన్నారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లా డుతూ.. గత ప్రభుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్ పథకంలో అవకతవకలు జరిగాయని, పైపులైన్లు సరిగా వేయకపోవడం వల్ల ఎవరికి తాగునీరు అందలేదని చెప్పారు. హౌసింగ్ బోర్డ్ లో తాగునీటి సమస్య ఉందని పాలచర్ల నుంచి పైప్ లైన్ వేసి నీరందించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ వో లక్ష్మణ రావు , సీతా నగరం పెరవలి కడియం ఎంపిపి లు , చిట్యాల, కేశవరం, ధర్మవరం, ఎమ్ ఆర్ పాలెం పంచాయ తీలు సర్పంచ్ లు (దిశా కమిటీ సభ్యులు), జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘోరంగా ఓడినా బుద్ధిరాలే.. వైసీపీ నేతలపై దేవినేని ఫైర్

- వైసీపీ నేతలు నోరు అదుపులోకి పెట్టుకొని మాట్లాడాలి
- మహిళల్ని కించ పర్చే విధంగా మాట్లాడితే సహించేది లేదు
- కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత వ్యాఖ్యలు: టీడీపీ నేత దేవినేని ఉమా తీవ్ర ఖండన

**గొల్లపూడి:**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అసభ్యకర వ్యాఖ్యలను టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన గొల్లపూడిలో రావూరి టవర్స్ (గోదావరి బ్లాక్) లో ప్రజలను కలసి కూటమి సుపరి పాలన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో సుమోటో కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. వైసీపీ నాయకులకు నోటి దరుసుతో అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సర్వసాధారణమైందని విమర్శించారు. ఇటువంటి నీచమైన భాష, దుర్భాషలు చేసి కొందరు జైలుకు వెళ్లినా, స్వాతంత్ర్య సమరయోధులుగా రొమ్ములు ఇరగదీసుకుంటున్నారని, నిండు శాసనసభలో కూడా ఇలాంటి అసభ్య ప్రవర్తన కనిపించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లపై వైసీపీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు ప్రజలు ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని ఉమా గుర్తు చేశారు. అయినప్పటికీ, వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదని విమర్శించారు.




# విజయవాడలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- మత్తుపదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు
- పలు బడ్డీకోట్లలో పొగాకు ఉత్పత్తులు సీజ్ చేసిన పోలీసులు

**విజయవాడ:**

పోలీసు కమిషనరేట్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేశారు పోలీసులు. వివిధ కళాశాలలు, స్కూల్స్ పరిసరాలలో "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమాన్ని నిర్వహించారు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసులు. డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు అధికారులు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సూచనల మేరకు మంగళవారం డి.సి.పి.లు కె.జి.వి.సరిత, శ్రీ కె.ఎం.మహేశ్వర రాజు పర్యవేక్షణలో సబ్ డివిజన్ పరిదిలోని వివిధ కళాశాలలు, స్కూల్స్ పరిసర ప్రాంతాలలో ఉన్న అన్నీ పాన్ షాప్స్ లను, బడ్డీ కోట్లలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రజారోగ్యాన్ని పాడు చేసే పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమంగా కలిగిఉన్న పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని పలువురిపై కేసులు నమోదు చేశారు. వివిధ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. గంజాయి, పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఇతర మత్తుపదార్థాలను సేవించడం వలన కలిగే అనార్థాల గురించి ప్రత్యేక నిపుణులతో అవగాహన కల్పించారు. ఈ సోదాలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు. యువతకు మత్తు పదార్థాలు, పొగాకు ఉత్పత్తులు సరఫరా చేస్తే ఏ మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



# జిల్లాలో గంజాయి ఆనవాళ్లు కనిపించకూడదు కృష్ణా జిల్లా ఎస్పీ

- జిల్లా పోలీసులతో ఎస్పీ గంగాధర రావు సమీక్ష
- గంజాయి, నేరాల నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశం

**విజయవాడ:**

కృష్ణాజిల్లా సిసిఎస్ పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధర రావు, ఐపీఎస్. ముందస్తు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకొని, రాత్రిపూట జరిగే దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరగకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని దిశా నిర్దేశం చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు, ఐపీఎస్., గారు కృష్ణాజిల్లా CCS అధికారులు, సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి నమోదైన కేసులు, ప్రాపర్టీ రికవరీ, నేరస్తులకు శిక్ష పడడంలో చేసిన కృషి మొదలైన విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ. క్షేత్రస్థాయిలో ముందస్తు సమాచార వ్యవస్థను పటిష్టపరుచుకుని తాళం వేసి ఉన్న ఇళ్లను ఎరగా చేసుకొని పగలు, రాత్రిపూట దొంగతనాలకు పాల్పడే వారి ఆటలకు చెక్ పెడుతూ, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు చేసే వారిపై నిఘా ఉంచాలన్నారు. నేరాల నియంత్రణకు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని ఉపయోగిస్తూ వాటిని ఛేదించే దిశగా కార్యచరణ రూపొందించాలని చెప్పారు. ఎప్పటికప్పుడు నేరస్తులు చేసే నేరాలకనుగుణంగా దర్యాప్తు విధానంలో కూడా మార్పు రావాలన్నారు. నేరాలను పూర్తి కట్టడి చేయడంలో కృషి చేయాలన్నారు. ఎవరైనా మీ పోలీస్ స్టేషన్ పరిధిలో విహారయాత్రలకు, బంధువుల ఇళ్లకు వెళ్ళవలసి వస్తే ముందస్తు సమాచారం పోలీసు వారికి తెలియజేస్తే గస్తీ ఏర్పాటు చేస్తామని మీ ఇంటికి రక్షణ కల్పిస్తామని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. జైలు నుండి రిలీజ్ అయిన పాత నేరస్తులపై నిఘా పెట్టి, వారు కొత్తగా ఏ నేరంలో కూడా పాల్గొనకుండా కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసులకు సూచించారు ఎస్పీ. ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. అలాగే సీసీ కెమెరాలు పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ వాడుకలో లేని వాటిని పునరుద్ధరించాలి. కృష్ణాజిల్లాలో గంజాయి ఆనవాళ్లు కనబడకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి కట్టడికి కృషి చేయాలన్నారు. గంజాయి విక్రేతలు ఎవరైతే ఉన్నారో వారి కదలికలను అనునిత్యం గమనిస్తూ, వారి ఆటలు కట్టడి చేసి గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. గంజాయి వినియోగించకుండా చూడటం, గంజాయి సేవించడం వలన కలిగే అనర్ధాలు, ఎదురయ్యే దుష్పరిణామాలు గూర్చి ప్రతి విద్యాలయాల వద్ద అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.


# రోడ్డు ప్రమాద బాధితులకి మంత్రి లోకేశ్ చేయూత

- రూ.15 వేలు ఆర్థిక సాయం
- స్థానిక నేతల ద్వారా అందజేత
- లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం

**మంగళగిరి:**

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారు ఐటి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్. కష్టంలో ఉన్నారని సమాచారం తెలిసిన వెంటనే స్పందించి, చేయూతనిచ్చి వారికి అండగా నిలుస్తున్నారు.వారి కుటుంబాల్లో ధైర్యాన్ని నింపుతున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికి పరిమితమైన మంగళగిరి పరిధి టిడ్కో సముదాయంలో నివాసం ఉంటున్న వామనపల్లి యోగానంద్ దీన పరిస్థితిపై సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న మంత్రి లోకేశ్.. వెంటనే స్పందించారు. బాధితునికి నారా లోకేష్ రూ.15 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. 15 వేలు నగదును స్థానిక నేతల ద్వారా టిడ్కో సముదాయంలోని యోగానంద్ కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. యోగానంద్ గతంలో ఆత్మకూరులో నివాసం ఉండేవాడు. స్వర్ణకార వృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవాడు. పనులు తక్కువ కావడంతో ఇటీవల రాపిడ్ సంస్థ ద్వారా బైక్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఇటీవల విజయవాడలో బైక్ పై వెళుతుండగా కారు ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. నాలుగు నెలల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. పేదరికం కారణంగా జీవనం ప్రశ్నార్థకమైంది. విషయం తెలుసుకొని మంత్రి లోకేశ్ బాధిత కుటుంబానికి చేయూతనిచ్చారు. తమ పరిస్థితిని తెలుసుకొని ఆర్థిక సాయం అందజేయించిన నారా లోకేష్ కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ యోగానంద్ కుటుంబానికి అండగా నిలుస్తామని లోకేష్ పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వాసా పద్మావతి,ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్,బూదాటి శ్రీనివాసరావు,అన్నం ఆదినారాయణ,కొల్లి శ్రీనివాసరావు, జంజనం సాంబశివరావు, షేక్ అయూబ్,హనుమాన్ సింగ్, సల లీలావతి, కాకి మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.





# పెట్టుబడులకు స్వర్గధామం అమరావతి లోకేశ్

- **ప్రెస్టీజ్, ANSR కంపెనీలకు మంత్రి లోకేశ్ ఆహ్వానం..**
- **పెట్టుబడులు పెట్టాలంటూ విజ్ఞప్తి**

**బెంగళూరు:**

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు క్యూ కడుతున్నాయి. బెంగుళూరులో పర్యటిస్తున్న ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేష్.. ఈ సందర్భంగా ప్రెస్టీజ్, ANSR కంపెనీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ప్రెస్టేజ్ గ్రూప్ ప్రతినిధులను విజ్ఞప్తి చేశారు. ప్రెస్టేజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జాయాద్ నోమాన్ లతో సమావేశం అయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెట్టుబడులకు పూర్తి అనుకూల వాతావరణం ఉందని, సుమారు రూ.65వేల కోట్లతో అమరావతి రాజధాని పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని వారికి మంత్రి వివరించారు. గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల రాకతో విశాఖపట్నం ఐటి హబ్ గా మారుతోందని అన్నారు. అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన ఏపీ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని, ప్లగ్ అండ్ ప్లే మోడల్ ప్రిబిల్ట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకారం అందించాలని నారా లోకేష్ కోరారు. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (GCCs) స్థాపన, నిర్వహణలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న ANSR సంస్థ విశాఖపట్నంలో GCCs కోసం ఒక ప్రత్యేకమైన ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించడానికి ఏపీ ప్రభుత్వంతో తనసమక్షంలో ఒక అవగాహన ఒప్పందం (MoU)పై సంతకం చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. మధురవాడ IT క్లస్టర్‌లో అత్యాధునిక GCC ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ANSR సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. కాగా ఈ క్యాంపస్ ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో 10వేలమందికి పైగా ఉద్యోగాలు కల్పించనుందని, ఏపీలోని అత్యుత్తమ ప్రతిభ గల పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకోవడంలో ప్రపంచస్థాయి సంస్థలకు ANSR మద్దతు నిస్తుందని ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.


## జగన్ పరామర్శల పేరిట అరాచకం మంత్రి పార్థసారధి

- **జగన్మోహన్ రెడ్డి తీరుతో రాష్ట్రానికి పరిశ్రమల దూరమయ్యాయి**
- **రెడ్ బుక్ పాలన కాదు.. అంబేద్కర్ రాజ్యాంగ పాలన సాగుతుంది**

**తుని:**

ప్రతిపక్షాలు రెడ్బుక్ రాజ్యాంగం అంటూ చేస్తున్న విమర్శలను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కౌంటర్ ఇచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ఆంధ్ర రాష్ట్రంలో పరిపాలన కొనసాగుతుందన్నారు. మంగళవారం తునిలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి మంత్రి పార్థసారథి హాజరయ్యారు. పట్టణ టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలలో 164 సీట్లు వచ్చాయని మనం సంతోషపడుతున్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారన్నారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్ల అప్పులు భారాన్ని ఈ ప్రభుత్వం నెత్తిన పెట్టిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో బ్రాండ్ అంబాసిడర్లమని చెప్పుకునే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ దరిదాపులకు కూడా రాలేరని నిరూపించామన్నారు. 1000 రూపాయల పెన్షన్ పెంచడానికి గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలం తీసుకుంటే తమ ప్రభుత్వం ఒక్కరోజులోనే నిర్ణయం తీసుకుని పెంచిన మొత్తాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతిపక్ష నాయకులను ప్రశ్నించేలా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పరామర్శల పేరుతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి ప్రజలను ఆందోళనకు గురి చేయడం ద్వారా రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూస్తున్నారని విమర్శించారు. అనంతరం ప్రభుత్వ కనబడదు కలిసి తారకరామా నగర్ లో పర్యటించారు. గడపగడప కు టిడిపి కార్యక్రమంలో పాల్గొన్నారు స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్యాస్ సబ్సిడీపై రెవిన్యూ అధికారులు ప్రజలకు సమగ్ర సమాచారాన్ని అందజేయాలన్నారు. అక్రమాలు దోపిడీలు చేసేవారికి రెడ్ బుక్ భయం ఏర్పడిందని విమర్శించారు. తప్పు చేయని వారు ఆందోళన చదవాల్సిన అవసరం లేదన్నారు.





## జక్కంపూడికి జనసేన నేతల వార్నింగ్

- **పవన్ కల్యాణ్‌పై జక్కంపూడి చేసిన వ్యాఖ్యలకు కౌంటర్**
- **నోరు అదుపులో పెట్టుకోవాలంటూ హెచ్చరిక**
- **గతంలో నువ్వుచేసిన ఛాలెంజ్ ఏమయ్యిందంటూ ప్రశ్న**

**రాజమండ్రి:**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చేసిన వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు జనసేన రాజమండ్రి సిటీ అధ్యక్షుడు వై శ్రీనివాసు. సినిమాల్లోనే కాదు, రాజకీయాల్లోనూ పవన్ కల్యాణ్ హీరో అని చెప్పారు. పవన్‌ను విమర్శించే స్థాయి జక్కంపూడి రాజాకు లేదన్నారు. రాజా సోదరుడు జక్కంపూడి గణేష్‌తో పాటు ఆయన తల్లి జక్కంపూడి విజయలక్ష్మిని కూడా టార్గెట్ చేసి మాట్లాడారు. జక్కంపూడి కుటుంబం అంతా జనసేన పార్టీలోకి చేరేందుకు ఇప్పటికీ జనసేన కేంద్ర కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇటీవల పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై జక్కంపూడి రాజా చేసిన అనుచిత వ్యాఖ్యలను శ్రీనివాస్ ఇతర జనసేన నాయకులు ఖండించారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో మంగళవారం జనసేన నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. భీమవరం, గాజువాకలో ప్రజలు తన్నితే పవన్ కళ్యాణ్ పిఠాపురంలోకి వచ్చి పడ్డాడని జక్కంపూడి మాట్లాడటంపై జనసేన నాయకులు మండిపడ్డారు. 2009లో రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోనూ, 2014లో రాజానగరం నియోజకవర్గంలోనూ జక్కంపూడి విజయలక్ష్మి పోటీ చేసినప్పుడు ప్రజలు కుడి, ఎడమలుగా తన్నితే వారు ఇంట్లో పడ్డారని గుర్తుంచుకోవాలన్నారు. విమర్శలు హుందాతనంగా రాజకీయాల్లో ఉండాలని, అనుచితంగా మాట్లాడడం నాయకుల లక్షణం కాదన్నారు. ఒక్కసారి అవకాశం అంటూ రాష్ట్రంలో 2019లో అధికారం చేపట్టి అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాష్ట్రాన్ని నాశనం చేసి చూపారనీ, రాజానగరం నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఇసుక, కొండలు, గుట్టలు అన్నీ యదేచ్ఛగా దోచుకున్నారని జక్కంపూడి రాజాపై మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేసిన జక్కంపూడి రాజా .. ఎందుకు తప్పుకోలేదని ప్రశ్నించారు. సవాల్‌కు కట్టుబడి రాజకీయ సన్యాసం చేయాలని పేర్కొన్నారు. జక్కంపూడి కుటుంబీకులకు జనసేన పార్టీలో స్థానం లేకపోవటంతో పవన్ కళ్యాణ్ పై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. జనసేన పార్టీ తలుపులు తెరిస్తే జిల్లా నుంచి జనసేనలోకి వచ్చే మొట్టమొదటి కుటుంబం జక్కంపూడి దేనని ఎద్దేవా చేశారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప దేవి మాట్లాడుతూ జక్కంపూడి కుటుంబం రాజానగరం నియోజకవర్గాన్ని అభివృద్ధి నడిపిస్తామంటూ అక్కడి ప్రజలను బతిమిలాడుకుంటే 2019లో రాజాకు అవకాశం కల్పించారని గుర్తుచేశారు. జక్కంపూడికి రాజకీయాల్లో హుందాతనం తెలియదన్నారు. భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ పై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తెలియజేసారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు జామి సత్యనారాయణ, నరసింహమూర్తి, ప్రసాదు, కే భాషావల్లి తదితరులు పాల్గొన్నారు.




## జగన్ పై దేశ ద్రోహం కేసులు పెట్టాలి మంత్రి పయ్యావుల

- **రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా జగన్ కుట్ర**
- **అన్ని ఆధారాలు ఉన్నాయన్న మంత్రి**

**అమరావతి:**


ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు వైఎస్ జగన్ కుట్రలు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. జగన్ అండ్ కో చేస్తున్న కుట్రలను దేశద్రోహంగా పరిగణించి వారిపై కేసులు నమోదు చేయాలని సీఎం చంద్రబాబును ఆయన కోరారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో పయ్యావుల మాట్లాడారు. ప్రజల్లోకి అసత్యాలు తీసుకెళ్లేందుకు బుగ్గన ప్రెస్‌మీట్‌లు పెడుతుంటే జగన్ 'ఎక్స్'లో పోస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు తమకు ఓట్లేయలేదనే అక్కసును వెల్లగక్కుతూ రాష్ట్రంపై కుట్రలు పన్నుతున్నారనేందుకు బలమైన ఆధారాలే ఉన్నాయన్నారు మంత్రి పయ్యావుల. నిధుల సమీకరణ కోసం ఏపీఎండీసీకి రూ.9వేల కోట్ల బాండ్లపై తప్పుడు ఫిర్యాదుతో రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడాలనుకున్నారు. దీనిని అడ్డుకునేందుకు విదేశాల్లో పనిచేస్తున్న ఉదయ్‌భాస్కర్ అనే వైసీపీ అభిమానితో 200 మెయిల్స్ పెట్టించారని మండిపడ్డారు. పెట్టుబడిదారులు దీన్ని సీరియస్‌గా తీసుకోకపోవడంతో బుగ్గన, జగన్ ప్రెస్‌మీట్లు, ఎక్స్‌లో పోస్టులతో రంగంలోకి దిగారు. అవి వర్కౌట్ కాకపోవడంతో వైకాపా నేత లేళ్ల అప్పిరెడ్డితో న్యాయస్థానంలో పిటిషన్ వేయించారు. ఆ పాచిక కూడా పారకపోవడంతో ఎంపీ వైవీ సుబ్బారెడ్డితో ఫిర్యాదు చేయించారని ఫైర్ అయ్యారు. ఈ కుట్ర వల్ల 4 గంటల్లో రావాల్సిన ఆర్థికపరమైన అనుమతులు 15 రోజుల ఆలస్యంగా వచ్చాయని తెలిపారు. ఏ తప్పూ చేయలేదు కాబట్టి విచారణ పూర్తవ్వాలని వేచి చూశామన్నారు పయ్యావుల. జగన్ హయాంలో తాకట్టుపెట్టి మరీ రుణాలు తీసుకున్న జాబితా బయటపెట్టాలా? సెబీ, ఆర్బీఐ ఇప్పుడు ఇచ్చిన క్లీన్‌చిట్‌పై వైసీపీ నేతలు ఏం సమాధానం చెబుతారు?" అని మంత్రి పయ్యావుల కేశవ్ నిలదీశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పయ్యావుల తెలిపారు. రాష్ట్రం బాగుండాలని ఉద్యోగులు పడిన తపన, వాళ్లు చేసిన పోరాటాలు తమకు తెలుసన్నారు.

- ఖండతరాలు దాటిన తిరుమల విద్యాసంస్థలు...
- కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ... గుజరాత్ నుంచి మిజోరామ్, నాగాలాండ్ వరకూ...
- ఐఐటీ, ఎన్ఐటీ, బిట్స్‌లో వేలాదిమంది తిరుమల విద్యార్థులే..
- అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకూ 700మందికి పైగా ఉన్నత ఉద్యోగాల్లో..
- త్వరలో విశ్వవిద్యాలయంగా మారనున్న తిరుమల విద్యా సంస్థ



# వికసించిన తిరుమల కుసుమాలు..!






భారత దేశంలో ఇటు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ అటు గుజరాత్ నుండి మేఖాలయ, అస్సాం, అరుణాచలప్రదేశ్ ప్రాంతాలైన మిజోరామ్, మణిపూర్, నాగాలాండ్ వరకూ అంటే మొత్తం భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో గల ఐఐటీ, ఎన్ఐటి, ఐఐఐటి (ట్రిబుల్ ఐఐటి), బిట్స్ వంటి పేరెన్నికగన్న టాప్ విద్యా సంస్థల్లో తిరుమలకు చెందిన సుమారు 4వేలకు పైగా విద్యార్థులు అభ్యసిస్తూ తిరుమల ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నారు. గత రెండేళ్ళ క్రితమే దేశంలోని అన్ని ఐఐటిల్లో తిరుమల విద్యార్థులు 1126 సీటు సాధించగా 2301 మంది, ట్రిబుల్ ఇబబటిలో 380 మంది, బిట్స్‌లో 95 మంది వెరసి దేశవ్యాప్తంగా 3902 నుంచి తిరుమల విద్యార్థులు సీట్లు సాధించారంటే తిరుమల విద్యా సంస్థ ఖ్యాతి ఏ రేంజ్ లో ఉందో స్పష్టమౌతుంది. ఈ సమయంలో గత రెండేళ్ళలోపువి. అప్పటి నుండి ఈ విద్యా సంవత్సరం జతచేస్తే సుమారు 7వేల మంది విద్యార్థుల వరకూ దేశంలో అన్ని ప్రముఖ విద్యాసంస్థల్లోనూ తిరుసుల విద్యార్థులు హవా కొనసాగుతుందనే చెప్పాలి. దేశంలో ఉన్న ఐఐటి, ఎన్ఐటి, ట్రిబుల్ ఐఐటి, బిల్స్ వంటి అన్ని విద్యా సంస్థల్లోనూ ఒకే సంస్థకు చెందిన విద్యార్థులు ఉండటం అసంభవం. అలాగే అమెరికా నుండి ఆస్ట్రేలియా వరకూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐటి కంపెనీల్లో తిరుమల విద్యార్థుల ఉద్యోగాలు సంపాదించారు. ఈఘనత కేవలం ఒక్క తిరుమల విద్యా సంస్థలకే తగ్గింది అనడంలో అతిశయోక్తిలేదనే చెప్పాలి. ఏదైనా విద్యా సంస్థ విజయాలు సాధించినా, ఆ సంస్థలోని విద్యార్థులు ఉన్నతంగా రాణించినా ఆ ప్రాంతం వరకే తెలుస్తుంది. అయితే ఒక విద్యా సంస్థలోని విద్యార్థులు దేశంలోని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ గుజరాత్ నుండి మిజోరామ్, నాగాలాండ్ వరకూ దేశం అంటే నలుమూలలుగా ఉన్న దేశం ఐఐటి, ఎన్ఐటి, ఐఐఐటి, బిట్స్‌లో వేలాది మందికి పైగా విద్యార్థులు ఒకే సంస్థకు చెందిన వారు ఉన్నారంటే ఆ విద్యా సంస్థ ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో స్పష్టమౌతుంది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి సమీపంలోని కాతేరులో ఉన్న తిరుమల విద్యా సంస్థలోని విద్యార్థులు ఒక్క భారతదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా వందల సంఖ్యలో ఉన్నారంటే తిరుసుల సంఖ్య స్టాండర్స్ ఏ స్థాయిలో ఉన్నాయో తేటతెల్లమవుతుంది. అమెరికా నుండి ఆస్ట్రేలియా వరకూ ప్రఖ్యాత యూనివర్శిటీల్లో ఉన్నత చదువులు కాకుండా ప్రపంచంలోనే ప్రఖ్యాత గాంచిన ఇది టెక్నాలజీ కంపెనీల్లో కూడా విద్యార్థులు ఉద్యోగాలు చేస్తున్నారంటే తిరుమల ఖ్యాతి ఖండాంతరాలు దాటింది అనడంలో అతిశయోక్తి లేదు. త్వరలో తిరుమల విశ్వవిద్యాలయం దిశగా తిరుమల విద్యా సంస్థలు మారనున్నాయి.

తిరుమలలోని వెంకటేశ్వరుని సన్నిధిని వైకుంఠంతో పోలుస్తారు... అందుకనే తిరుమలని ఆనందనిలయంగా భక్తజనకోటి. భావిస్తున్నారు. ఒక్కసారి కలియుగదైవమైన శ్రీవేంకటేశ్వర స్వామిని వీక్షిస్తే జన్మచరితార్థంగా భావించి పులకరించి ఆధ్మాతికతో తరిస్తారు... అయితే రాజమహేంద్రవరంలోని గోదావరి తీరంలో ఉన్న తిరుమల విద్యా సంస్థలో తమ పిల్లలను చేర్చుకుంటే అదే తమ పిల్లల భవిష్యత్‌కు కొండంత భరోసాగా నిలుస్తోందనీ తల్లిదండ్రులు భావిస్తున్నారు. తిరుమల అంటేనే పవిత్రమైనదని (తిరు అంటే పవిత్రమైన మల అంటే కొండ అని అర్థం) అంటారు. (యాదృశ్చికమో లేదా కాకతాళీకమో గాని తిరుమల విద్యా సంస్థల అధినేత పేరుకూడా తిరులమలరావే... అందుకనే పవిత్ర తిరుపతిని నిత్యం స్మరించేలాగ తిరుపతిలో ఉన్న ఏడు కొండలకు కున్న పేర్లను కూడా తిరుమల విద్యా సంస్థలోని భవనాలకు నామకరణం చేశారు... తిరుమల అంటేనే ఆధాత్మికతకు ప్రతీక.. అదే తిరుమల విద్యాసంస్థలోనూ ఉంచాలంటే నున్న తిరుమలరావు (ఎన్.టి.ఆర్) తో పాటు తిరుమల విద్యా సంస్థ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపక బృందంలో ఏఒక్కరూ కూడా మద్యం అనేది ముట్టరంటే అధ్యాపకుల ఎంపికపై తిరుమలరావు శ్రద్ధగా ఉందో అర్థం చేసుకోవచ్చు... సర్వసాధారణంగా విద్యా వ్యాపారం చేసేవారు ఒక వ్యాపార దృక్పథంతో చూస్తారు. అయితే దీనికి భిన్నంగా తిరుమలరావు నిత్యం విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తూనే ఉంటారు. సాధారణంగా పేరేనికగన్న విద్యా సంస్థల్లో సీటు కోసం ప్రముఖుల సిఫార్సులు సర్వసాధారణం. అయితే తిరుమలకు కూడా ప్రముఖుల సిఫార్సులు తాకిడి ఎంతో ఎక్కువగానే ఉంటుంది. అయితే దీనికి భిన్నంగా, తిరుమలరానే స్వయంగా ప్రముఖులకు, ప్రజా ప్రతినిధులకు, బడా వ్యాపారవేత్తలకు ముందుగానే ఫోన్లు చేసి తమ విద్యాసంస్థలోని సీట్లు అన్నీ అయిపోయాయి.. దయ ఉంచి సిఫార్సులు లేఖలు, ఫోన్లు చేయవద్దంటూ అభ్యర్థిస్తున్నారంటే తిరుమలలో సీటు పొందాలంటే తల్లిదండ్రులు ఎంత కష్టపడాలో స్పష్టం అవుతుంది. అలాగని వచ్చిన ప్రతీ విద్యార్థికి తిరుమల విద్యాసంస్థలో చోటు దక్కే పరిస్థితి ఉండదనే చెప్పాలి. ఇతర ప్రాంతాల నుండి ఇతర విద్యాసంస్థల నుండి వచ్చిన విద్యార్థులకు ఒకటికి రెండుసార్లు విద్యార్థి సామర్థ్యంపైనా, సబ్జెక్టా " పరీక్షలు నిర్వహించి ప్రాథమిక పరీక్షల ద్వారా వడబోసి సీట్లు కేటాయిస్తారు. అందుకనే రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ అయినా, వైద్య, పాలిటెక్నికల్, నీట్, ఐఐటి అయినా మొదటి పది ర్యాంకులు, అలాగే మొదటి 100 ర్యాంకుల లోపు తిరుమల విద్యార్థులు ఉండితీరాల్సిందే అంటున్నారు తల్లిదండ్రులు... తిరుమలలో చేరితే విద్యార్థులను ఉతికి ఆరేస్తారు. ఉదయం నుండి రాత్రి వరకూ తోమేస్తారు అని ఇతర విద్యాసంస్థల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నప్పటికీ తల్లిదండ్రులు మాత్రం విద్యా తిరుమల సంస్థలపై గిట్టనివారు చేసే దుష్ప్రచారాలు తప్ప తమ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచి ర్యాంకులు సాధించే విధంగా కృషిచేస్తున్న తిరుమల సేవలను బహిరంగంగానే కొనియాడుతున్నారు. ఇక పాఠాలు చెప్పే అధ్యాపక బృందాన్ని కూడా తిరుమలరావు ఎంతో గౌరవంగానే చూస్తారు. అధ్యాపకులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలకు పాఠాలు బోధిస్తారనే ఉద్దేశ్యంతో అధ్యాపకుల ఆరోగ్యం కోసం కూడా జిమ్ ఏర్పాటుచేశారంటే అధ్యాపకులు శ్రేయస్సు కూడా ఆయన ఏ స్థాయిలో పర్యవేక్షిస్తారో స్పష్టమౌతుంది. సర్వసాధారణంగా ప్రతీ ప్రయివేట్ స్కూల్ విద్యాసంస్థలు పునఃప్రారంభానికి నెలరోజుల నుండి ఆయా విద్యా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, బోధనా సిబ్బందికి కూడా టార్గెట్స్ ఇచ్చి ఇంటింటికి తిరిగి అడ్మిషన్లు చేస్తారు. కొన్ని సందర్భాల్లో అడ్మిషన్స్ చేయించని అధ్యాపకులను కొనసాగించకుండా నిలిపివేసిన దాఖలాలు కూడా కోకొల్లలు.. అయితే దీనికి విరుద్ధంగా తిరుమలలో పనిచేసే శిక్షణ బృందం గానీ, రిప్రజెంటేటివ్స్ గాని ఏ ఒక్క విద్యార్థి ఇంటికి వెళ్లి తమ స్కూల్లో చేర్పించాలనీ చెప్పిన దాఖలాలు లేవనే చెప్పాలి.

**నిత్యం సందడి**

పిల్లలను స్కూల్లో జాయిన చేశాము.. ఫీజులు కట్టేసాం... బస్సు ఫీజులు చెల్లించాము... విద్యాసంవత్సరం వరకూ మనం స్కూలు వంద చూడనవసరం లేదు ..... మనం చూసుకోఅబ్బర్లద్దు అని తల్లిదండ్రులు భావిస్తున్నారు. అయితే తిరుమల విద్యా సంస్థలో మాత్రం ప్రతీ విద్యార్థి నడవడికి, చదువు, సంస్కారం పై నిత్యం ఆరా తీయడమే కాకుండా చదువులో వెనుకబడినా, ప్రవర్తనలో తేడా వచ్చినా స్వయంగా తిరుమలరావు విద్యార్థికి క్లాసు పాడతారు. అందుకనే వేలాది మంది విద్యార్థులు పేర్లు కూడా తిరుమలరావు గుర్తుపెట్టుకుని చెప్పగలరంటే విద్యార్థులతో ఆయన మమేకమయ్యే పద్దతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. పొరపాటున ఏ విద్యార్థి అయినా క్రమశిక్షణ తప్పి మాట వినకపోతే తల్లిదండ్రులను పిలిపించి విద్యార్థి ఎదురుగానే చెబుతారు. అనంతరం కూడా విద్యార్థి ఎలా నడుస్తున్నాను. నడవడిక, అల్లరి, చిల్లర పనులపై తిరుమలలో అధ్యాపకులు నిరంతరం పర్యవేక్షణ చేస్తారు. అందుకనే తిరుమల స్కూల్లో తమ పిల్లలను జాయిన్ చేస్తే నిత్యం తిరుమల నుండి అనుబంధం ఉన్నట్టుగానే తల్లిదండ్రులు భావిస్తాడు...

**నిరాడంబరతే ఆయన గుర్తింపు...**

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు విశాఖ, విజయవాడ, హైద్రాబాద్ వంటి ప్రాంతాలకు తిరుమల విద్యాసంస్థ సుపరిచితమే. అయితే ఆయా ప్రాంతాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు నర్సరీ నుండి తిరుమలలో చదివినవారే...ఒకవైపు ఎంబీబీఎస్, నీట్, మరొకవైపు ఇంజనీరింగ్, ఐఐటిల్లో వేలాది ర్యాంకులు సాధించిన విద్యార్థులు నేడు దేశం, విదేశాల్లో చదువుతూ ఇండియా వచ్చిన ప్రతీసారి తిరుమలరావు సార్ నీ కలవందే వెళ్లరంటే విద్యార్థులతో తిరుమలరావుకు ఉన్న అనుబంధం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎంత ఎత్తుఎదిగినా ఒదిగుండాలంటే సామెత తిరుమలరావుకు సరిగ్గా సరిపోతుందని తల్లిదండ్రులు కితాబిస్తారు.





# ఎయిరిండియా ప్రమాదంపై నివేదిక

• కేంద్రానికి అందజేసిన ఏఏఐబీ

**టీపీఎన్, ఢిల్లీ :**
యావత్ ప్రపంచం ఉలిక్కిపడేలా చేసిన గుజరాత్ లోని అహ్మదాబాద్ విమాన ప్రమాదంకు సంబంధించి ప్రాథమిక నివేదిక సిద్ధమైంది. ఈ రిపోర్ట్ ను కేంద్రానికి చేరింది. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేసిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (AAIB) పౌర విమానయాన మంత్రిత్వ శాఖ , ఇతర సంబంధిత అధికారులకు తన ప్రాథమిక నివేదికను అందజేసింది. ఈ నివేదిక దర్యాప్తులో భాగంగా సేకరించిన ఫలితాల ఆధారంగా పొందపర్చినట్టు తెలుస్తోంది. ఈ వారం చివర్లో ఈ నివేదికను ప్రజలకు విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక నివేదికలోని విషయాలు తెలియనప్పటికీ, ప్రమాదానికి కారణంపై కీలకమైన సమాచారం లభిస్తుందని భావిస్తున్నారు.

జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విమానాశ్రయం నుంచి లండన్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన 32 సెకన్లలోనే కూలిపోయింది. 10 మంది క్యాబిన్ సిబ్బంది , ఇద్దరు పైలట్లు సహా విమానంలో ఉన్న 270 మందికిపైగా సజీవ దహనమయ్యారు. ఈ భయంకరమైన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ చనిపోయారు. 11A సీటులో కూర్చున్న ఒకరు మాత్రమే ఈ విషాదం నుండి బయటపడ్డారు.విమానం యొక్క బ్లాక్ బాక్స్‌లు కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (CVR) ఫ్లైట్ డేటా రికార్డర్ (FDR) తరువాతి రోజుల్లో లభించాయి. జూన్ 13న క్రాష్ సైట్‌లోని భవనం పైకప్పు నుండి మరొకటి జూన్ 16న శిథిలాల నుంచి లభించింది.

జూన్ 25 నాటికి బ్లాక్ బాక్స్ లోని క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్ నుంచి డేటా విజయవంతంగా డౌన్‌లోడ్ చేసినట్లు పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. విమానంలోని ఇంధన స్విచ్‌ల స్థానాన్ని పరిశీలిస్తున్నారు. వారు కనుగొనబడిన ఇంధన స్విచ్‌ల శిథిలాలతో డేటాను ధృవీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. విమానంలో కీలకమైన దశలో పైలట్లు ప్రమాదవశాత్తూ ఏవైనా ఇంజిన్‌లను స్విచ్ ఆఫ్ చేశారో లేదో నిర్ధారించడంలో ఇది కీలకమైనది. డ్యూయల్‌ఇంజన్ వైఫల్యం ప్రమాదానికి దారితీసిందా లేదా అనే దానిపై కూడా వారు దర్యాప్తు చేస్తున్నారు. ఎయిర్ ఇండియా బోయింగ్ 787 విమానాల పైలట్‌లకు AI171 విషయంలో మాదిరిగా 400 అడుగుల కంటే తక్కువ ఎత్తులో డ్యూయల్‌ఇంజన్ వైఫల్యాన్ని ఎదుర్కోవడానికి శిక్షణ తీసుకులేదు.



# మహారాష్ట్ర నవనిర్మాణ సేన ర్యాలీలో రాజకీయ యుద్ధం

• మార్చ్ లో పాల్గొనేందుకు యత్నించిన మంత్రికి అవమానం

**టీపీఎన్, థానే :**
మహారాష్ట్ర థానేలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మహారాష్ట్ర నవనిర్మాణ సేన (MNS) నిర్వహించిన ర్యాలీపై రాజకీయ రగడ చెలరేగింది. శివసేన మంత్రి నిరసనలో పాల్గొనడానికి ప్రయత్నించడం ఉద్రిక్తతలకు దారి తీసింది. మంత్రి ప్రతాప్ సర్నాయక్‌ను తీవ్ర దుర్భాషలాడుతూ..థానేలోని నిరసన స్థలం నుండి బయటకు వెళ్ళమని బలవంతం చేశారు.

అగ్నికి ఆజ్యం పోసినట్టు మరాఠా భాషా వివాదం ఒకవైపు ముదురుతుంటే.. ఇలాంటి పరిస్థితుల్లో ఎంఎన్ఎస్ కార్యకర్తలు నిర్వహించిన నిరసన ఉద్రిక్తతలకు దారితీసింది.

మరాఠీ మాట్లాడనందుకు నిరాకరించినందుకు ఫుడ్ స్టాల్ యజమానిపై MNS కార్యకర్తలు దాడి చేశారు. దీనికి నిరసనగా వ్యాపారులు నిర్వహించిన ఆందోళనను తిప్పికొట్టేందుకు రాజ్ థాకరే నేతృత్వంలోని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (MNS) కార్యకర్తలను థానేలోని మీరా రోడ్‌లో మార్చ్ నిర్వహించారు.

MNS కార్యకర్తలు వీధుల్లోకి రాగా, పోలీసులు వారిని పట్టుకుని పోలీసు వ్యాన్లలో ఎక్కించడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు ఎంఎన్ ఎస్ నిరసనకు అనుమతి ఇవ్వలేదు. స్లాప్‌గేట్ సంఘటనకు వ్యతిరేకంగా వ్యాపారులు నిరసన తెలిపేందుకు ఎందుకు అనుమతించారని ప్రశ్నించారు. తాము శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వస్తే అనుమతి ఇవ్వకుండా ఎందుకు అడ్డుకున్నారనిప్రశ్నించారు. మహారాష్ట్రలో నివసించే వారు మరాఠీ నేర్చుకోవాలని.. నేర్చుకోని వారు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు కార్యకర్తలు.

ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారనే ఆరోపణలను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తోసిపుచ్చారు. మహారాష్ట్రలో ప్రతి ఒక్కరికీ నిరసన ప్రదర్శన చేపట్టే హక్కు ఉంది. పోలీసుల అనుమతి తీసుకున్న తర్వాత ఎవరైనా చేయవచ్చు. ట్రాఫిక్ సమస్యలు, తొక్కిసలాట ప్రమాదాలు మొదలైనవి ఉన్నాయి. నిరసన తెలిపే మార్గాన్ని మార్చమని వారిని (ఎంఎన్ఎస్ నాయకులు) కోరినట్లు పోలీసు కమిషనర్ చెప్పారని తెలిపారు. కానీ వారు మొండిగా వ్యవహరించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారని అన్నారు.

భాషా వివాదం మధ్యలో ఆదివారం అర్ధరాత్రి ఒక దుకాణదారుడిపై దాడి జరిగింది. మీరా రోడ్‌లో 'జోధ్‌పూర్ స్వీట్ షాప్' నడుపుతున్న 48 ఏళ్ల బాబులాల్ చౌదరిని ఏడుగురు MNS దుండగులు చెంపదెబ్బ కొట్టి బెదిరించారు, ఎందుకంటే అతని సిబ్బందితో హిందీలో మాట్లాడారు. MNS కార్మికులు శ్రీ చౌదరి ,శ్రీ భాగరామ్ మరాఠీలో మాట్లాడాలని డిమాండ్ చేశారు దుకాణ యజమాని రాష్ట్రంలో అన్ని భాషలు మాట్లాడతారని ఎత్తి చూపారు. ఈ దాడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది, ఇది మహారాష్ట్రలో భాషా చర్చను తిరిగి రేకెత్తించింది.

మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాల నేపథ్యంలో భాషా వివాదం కూడా కొనసాగుతోంది. విడిపోయిన బంధువులు ఉద్ధవ్ థాకరే ,ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ థాకరే తిరిగి కలిశారు 'స్లాప్‌గేట్' సంఘటనపై బిజెపి రాజకీయ దాడులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల పాఠ్యాంశాల్లో 'హిందీ'ని ప్రవేశపెట్టడంపై రాజకీయ వివాదం మరింత ముదిరింది.

"విభజించి పాలించు" విధానం ద్వారా బిజెపి రాజకీయ మైలేజ్ పొందేందుకు ప్రయత్నిస్తోందని ఉద్ధవ్ ఠాక్రే ఆరోపించారు. తాను ఏ భాషకూ వ్యతిరేకం కాదని, బలవంతంగా దాని రుద్దడాన్ని వ్యతిరేకిస్తాన్నారు. "విభజించి పాలించు అనేది ఎల్లప్పుడూ బిజెపి విధానం. ఈ తరహా రాజకీయాలు ఇప్పుడు దాని ఔచిత్యాన్ని కోల్పోతున్నాయి. శనివారం ముంబైలో జరిగిన మా ర్యాలీ విజయవంతం కావడంతో వారి పార్టీ అశాంతికి గురైనట్టు ఉందని అర్థం అవుతుందన్నారు.



# జమ్మూకాశ్మీర్ ఎల్జీపై డిప్యూటీ సీఎం ఆగ్రహం

**టీపీఎన్, జమ్మూకాశ్మీర్ :**
జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ పై తీవ్ర విమర్శలు చేశారు ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం సురేందర్ చౌదరి. యూటీలో ధ్వంద అధికారాల అంశాన్ని లేవనెత్తారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ప్రజలకు తగినంత పనులు చేయలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన అధికారాలను నిర్వచించే లావాదేవీల వ్యాపార నియమాల (టిబిఆర్) కు సంబంధించిన ఫైల్‌ను ఎందుకు తిరిగి ఇవ్వడం లేదని ఎల్జీ సిన్హాను ప్రశ్నించారు. అధికారం చేపట్టిన ఎనిమిది నెలల తర్వాత కూడా యువతకు ఉద్యోగాలు కల్పించలేకపోతున్నామని బాధపడ్డారు.

దేశంలోని ఇతర ఎన్నికైన ప్రభుత్వాల మాదిరిగానే ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని జమ్మూ & కాశ్మీర్ ప్రభుత్వం యువత , వృద్ధుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకోవాలని అనుకుందని కానీ ద్వంద్వ కేంద్రపాలిత ప్రాంతం కావడంతో ద్వంద అధికారాల కారణంగా వాటిని చేయలేకపోయామని తెలిపారు. జమ్మూ నుండి సరిహద్దు రాజౌరి జిల్లాలోని సుందర్‌బానీ మీదుగా మారుమూల దద్దల్ కలసర గ్రామానికి వెళ్లే బస్సును చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అక్టోబర్‌లో బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం లెఫ్టినెంట్ గవర్నర్ సహకరించడం లేదని చెప్పారు. డిప్యూటీ సీఎం వ్యాఖ్యలు రాజకీయ ప్రాముఖ్యతను సంతరించుకుంది.

2024 జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి రాష్ట్ర బిజెపి చీఫ్ రవీందర్ రాణాను ఓడించి జెయింట్ కిల్లర్‌గా అవతరించిన చౌదరి, రాష్ట్ర హోదా, విద్యుత్ పంపిణీ , ప్రత్యేక హోదా పునరుద్ధరణ వంటి అంశాలపై తీవ్ర స్వరంతో వ్యతిరేకించారు. 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దు చేసి, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిన కేంద్రం చర్యతో జమ్మూ, కాశ్మీరీ ప్రజలు సంతోషంగా లేరన్నారు డిప్యూటీ సీఎం.

డిప్యూటీ సీఎం అసెంబ్లీలో కూడా ఈ అంశాలను లేవనెత్తారు. బిజెపి ఎమ్మెల్యేల నిరసనల మధ్య ఆర్టికల్ 370 పునరుద్ధరణపై జమ్మూ కాశ్మీర్ ఎన్నికైన ప్రతినిధులతో చర్చలు జరపాలని కేంద్రాన్ని కోరుతూ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు చౌదరి. జమ్మూ కాశ్మీర్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ (జెకెఎఎస్) కు చెందిన 48 మంది అధికారులను బదిలీ చేయాలన్న ఎల్‌జి చర్య జెమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించిందని ఎన్‌సి నేతృత్వంలోని ప్రభుత్వం ఇటీవల ఆరోపించిన తర్వాత, ఏప్రిల్‌లో చౌదరి ఇంటి నుండే పాలక ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దని చివరిసారిగా ఢిల్లీని హెచ్చరించారు

# నాకు లగ్జరీ లైఫ్ అంటేనే ఇష్టం : కంగనా

• రాజకీయ జీవితం నాకు సెట్ కాదు

**టీపీఎన్, ముంబై :**
హిమాచల్ ప్రదేశ్ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు సభ్యురాలిగా తొలిసారిగా ఎన్నికైనందుకు తనకు ఆనందం లేదన్నారు. తాను చాలా 'స్వార్ధపరురాలిని అని.. విలాసాలను ఆస్వాదిస్తానని, ప్రజాసేవ చేయడానికి తనకు అంతగా ఆసక్తి లేదని అన్నారు. తన రాజకీయ జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే ఆలోచన అస్సలు లేదని చెప్పారు. దేవుడు నన్ను ప్రధానమంత్రిని చేయడని ఆశిస్తున్నానని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

**ప్రధాని పదవిపై ఆశలేదు**

బిజెపి ఎంపీగా ఉన్న కాలంలో కంగనా పార్టీ లైన్‌కు కట్టుబడి ఉండనందుకు ఆమెను పలుమార్లు మందలించారు అధిష్టానం పెద్దలు .సోషల్ మీడియాలో వ్యవసాయ చట్టాలపై ఆమె చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం చెలరేగింది. వెంటనే పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా తనకు ఫోన్ చేశారని చెప్పారు. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నానని తెలిపారు.

మీకు పెద్ద రాజకీయ ఆశయాలు ఉన్నాయా, ఉదాహరణకు ఒకరోజు ప్రధానమంత్రి కావడం వంటివి ఉన్నాయా అని అడిగినప్పుడు, అలా జరగకూడదని ప్రార్థిస్తున్నానని కంగనా చెప్పారు. నేను భారత ప్రధానమంత్రి కావడానికి సమర్థురాలిని అని నేను అనుకోను, ఆ కోరిక నాకు లేదు. సామాజిక సేవ చేయాలనే నేపథ్యం ఎప్పుడూ లేదు. నేను చాలా స్వార్థపూరిత జీవితాన్ని గడిపాను. నాకు పెద్ద ఇల్లు, పెద్ద కారు కావాలి, నాకు వజ్రాలు కావాలి. నేను అందంగా కనిపించాలనుకుంటున్నాను. నేను జీవించిన జీవితం అలాంటిది. ఇది నాకు ఒక రకమైన పుట్టుక. దేవుడు నన్ను ఏ ఉద్దేశ్యం కోసం ఎంచుకున్నాడో నాకు తెలియదు. కానీ నా జీవితాన్ని ఈ గొప్ప త్యాగంగా నేను చూడను... నాకు అలాంటి జీవితం ఇష్టం లేదు. నేను ఎవరిపైనా అలా కోరుకోను... నాలో అది లేదని తన మనస్సులో మాటను బయటపెట్టారు కంగనా.





# కోట్లు కూడబెట్టిన హర్యానా మాజీ ఐఏఎస్

**టీపీఎన్, హర్యానా :**
హర్యానాకు కేడర్ కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆస్తుల చిట్టా చూస్తూ ఎవ్వరైనా నోరు వెళ్లబెట్టాల్సిందే. తరతరాలకు సరిపడా ఆస్తులను కూడబెట్టారు. కోట్లు కొల్లగొట్టిన అవినీతి సొమ్ముతో లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తున్నారు. రూ. 14.06 కోట్ల బ్యాంకు బ్యాలెన్స్, 2 పెద్ద ఇళ్ళు, 7 అపార్ట్‌మెంట్లను గుర్తించారు ఈడీ అధికారులు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద మురారి లాల్ తయాల్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాత్కాలికంగా జప్తు చేసింది.

మురారీ మాయలు మాములుగా లేవు. ఆయన సంపాదించిన ఆస్తులు పలు రాష్ట్రాల్లో కోట్లు విలువ చేస్తాయి. వాటిలో చండీగఢ్ , న్యూఢిల్లీ, గుర్గావ్‌లలో రెండు ఇళ్ళు , ఏడు అపార్ట్‌మెంట్‌లు ఉన్నాయి. పలు బ్యాంకుల్లో కోట్ల నగదును గుర్తించారు అధికారులు. జూన్ 30న ED అధికారులు ఆస్తులను అటాచ్ చేశారు. కానీ సోమవారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో దీని గురించి అధికారిక ప్రకటన విడుదల చేశారు.

అప్పటి హర్యానా ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భూపిందర్ సింగ్ హుడాకు ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నప్పుడు తయల్ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (CCI) సభ్యుడిగా ఉన్నాడు. 2005 మార్చి 6 నుంచి 2009 అక్టోబర్ 31 వరకు పనిచేశాడు. ఆ సమయంలో తాయల్ అక్రమంగా ఆస్తులు సంపాదించారనే ఆరోపణలతో ఆయనతోపాటు ఇతరులపై ఈడీ దర్యాప్తు చేస్తుంది. 2006 జనవరి 1 నుంచి 2014 డిసెంబర్ 31 వరకు తయాల్ తన ఆదాయానికి మించి ఆస్తులను కూడబెట్టారని సీబీఐ తన ఎఫ్ఐఆర్‌లో ఆరోపించింది. తయల్, ఆయన భార్య సవితా తయల్, కుమారుడు కార్తీక్ తయల్ ల ఆర్థిక రికార్డులను, వారి ఆదాయపు పన్ను రిటర్నులు, ఇతర ఆర్థిక లావాదేవీలను ఈడీ దర్యాప్తు చేస్తోంది.


మనేసర్‌లో భూసేకరణకు సంబంధించిన అవకతవకలకు సంబంధించి సీబీఐ 2015 ఆగస్టు 12న మొదటి ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దర్యాప్తు ఆధారంగా 2017లో తయాల్‌పై అతని ఆదాయానికి మించిన ఆస్తులకు సంబంధించి రెండో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. సవితా తయల్ 2012లో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేసి, హర్యానా పబ్లిక్ సర్వీస్ కమిషన్ (HPSC) సభ్యురాలిగా నియమితులయ్యారు. ఆమె 2016లో HPSC నుండి పదవీ విరమణ చేశారు.




# ట్రంప్‌నకు బ్రెజిల్ అధ్యక్షుడు వార్నింగ్

- **అమెరికా బెదిరింపులకు భయపడం**

**టీపీఎన్, బ్రెజిల్ :**



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ట్రంప్ బెదిరింపులకు భయపడేది లేదని చెప్పారు. తాటాకు చప్పుళ్లకు బెదిరిపోమని తెలిపారు. ట్రంప్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అంతర్జాతీయ వాణిజ్యం డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి మార్గాలను అన్వేషిస్తున్నామని స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు "సోషల్ మీడియాలో సుంకాలను సాకుగా చూపించి బెదిరించడం సరికాదని లూలా మండిపడ్డారు.

బ్రెజిల్ లోని వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం చివరి రోజు అనేక మలుపులు తిరిగింది. గంటల వ్యవధిలో ట్రంప్ ట్రూత్ సోషల్‌లో రెండు పోస్ట్‌లను సెండ్ చేయడం సంచలనంగా మారింది. బ్రిక్స్ సమావేశానికి హాజరైన అనేక దేశాలు సుంకాలను ఎదుర్కోవాల్సిందేనని ట్రంప్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. ప్రపంచంలో మంచి చేయాలని చూస్తున్న వారిపై ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నించే వారు ఎప్పటికీ శక్తివంతులు కాలేరని విమర్శించారు.

ప్రపంచ జనాభాలో 49% ప్రపంచ GDPలో 39% ప్రాతినిధ్యం వహిస్తున్నాయి BRICS దేశాలు. అందుకే ట్రంప్ వాటిని చూసి ఆందోళన చెందుతున్నట్టు కనిపిస్తోంది. డాలర్ కు ప్రత్యామ్నాంగా వేరే కరెన్సీ ఏమైనా అమల్లోకి తీసుకువస్తారా అని ట్రంప్ టెన్షన్ పడుతున్నట్టు కనిపిస్తోందని పరోక్షంగా విమర్శలు చేశారు. బ్రిక్స్ దేశాల నాయకులు యుద్ధం , శాంతి, వాణిజ్యం, ప్రపంచంలో పరిమాణాలు, ట్రంప్ సుంకాలపై చర్చించారు. పన్నుల తీవ్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలోని పలు దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తతలపై చర్చించారు. ఇరాన్‌పై వైమానిక దాడులపై బ్రిక్స్ బృందం అమెరికా చర్యలను ఖండించింది. అమెరికన్ వ్యతిరేక విధానాలకు మద్దతిస్తే ఏ దేశానికైనా అదనంగా 10% టారిఫ్ లు విధిస్తామని ట్రంప్ బెదిరించారు.ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు.



# గాజా కాల్పుల విరమణపై ట్రంప్ ఉత్సాహం

- **ట్రంప్ కు నోబెల్ అర్హుడే:నెతన్యాహు**

**టీపీఎన్, వాషింగ్టన్ :**

ఖతార్‌లో ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరిగిన తాజా చర్చలలో ఎటువంటి పురోగతి లేనప్పటికీ, గాజా కాల్పుల విరమణ చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతోషం వ్యక్తం చేశారు. చర్చలతో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు.

కాల్పుల విరమణపై ఈ వారంలో ఒప్పందం కుదుర్చుకోవాలని ట్రంప్ ఇటీవల ఇజ్రాయెల్ , హమాస్‌పై ఒత్తిడి పెంచారు. తాను అనుకున్నది కచ్చితంగా జరుగుతుందని నమ్మకంతో చెప్పారు.కానీ వాస్తవంలో మాత్రం అలా జరిగేలా కనిపించడం లేదు. వాషింగ్టన్ లో జరిగిన విందులో ట్రంప్ , నెతన్యాహులు పాలస్తీనియన్లను శాశ్వతంగా గాజా నుంచి తరలించడానికి ఈ ఏడాది ప్రారంభంలో సూచించిన ప్రతిపాదనల గురించి అడిగారు. ఇజ్రాయెల్ పొరుగు దేశాల నుండి దీనికి సహకారం ఉందని ట్రంప్ చెప్పగా..పాలస్తీనియన్లకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు USతో కలిసి పనిచేస్తున్నానని నెతన్యాహు చెప్పారు. ప్రజలు ఉండాలనుకునే వారు ఉంటారని.. వెళ్లిపోవాలనుకునే వారు వెళ్లిపోవచ్చని నెతన్యాహు సూచించారు. పాలస్తీనియన్లను గాజా నుండి బలవంతంగా బయటకు పంపాలనే ప్రతిపాదనలను UN, అరబ్ నాయకులు, మానవ హక్కుల సంస్థలు , పాశ్చాత్య ప్రభుత్వాలు ఖండించాయి. అరబ్ దేశాలు మాత్రం గాజాలో భారీ పునర్నిర్మాణంతో కూడిన ప్రత్యామ్నాయ ప్రణాళికను సూచించాయి.

ఆక్రమిత భూభాగంలోని ప్రజలను బహిష్కరించడం లేదా బలవంతంగా పంపించివేయడం అంతర్జాతీయ చట్టం ప్రకారం ఖచ్చితంగా నిషేధమని UN హెచ్చరించింది. ఇజ్రాయెల్ గాజా స్ట్రిప్‌పై ఎల్లప్పుడూ భద్రతా నియంత్రణ ఉంచుతుందని చెప్పారు. ఇజ్రాయెల్‌తో పాటు స్వతంత్ర పాలస్తీనా రాజ్యం అనే భావనకు అంతర్జాతీయ సమాజంలోని అధిక శాతం మద్దతు ఉంది. UN సభ్య దేశాలలో దాదాపు మూడు వంతులు అధికారికంగా పాలస్తీనా రాష్ట్రాన్ని గుర్తించాయి. ఇటీవల ఇజ్రాయెల్ రక్షణ మంత్రి మాట్లాడుతూ గాజాలోని 2 మిలియన్ల మంది పాలస్తీనియన్లను, హమాస్ కార్యకర్తలు కాదని నిర్ధారించుకోవడానికి వారిని పరీక్షించిన తర్వాత దక్షిణంలోని ఒక శిబిరానికి తరలించడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని సైన్యాన్ని ఆదేశించినట్లు చెప్పారు.

**యుద్ధాన్ని ముగించడంపై ట్రంప్ మాటలో..**

హమాస్ , ఇజ్రాయెల్ మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు జరిగినా ఎటువంటి పురోగతిని సాధించలేదని ఓ అధికారి చెప్పారు. మరోవైపు ట్రంప్ మాత్రం కాల్పుల విరమణను కోరుకుంటున్నాని తెలిపారు. వచ్చేవారంలో ఒప్పందంపై సంతకం చేస్తారో లేదా అనేది సస్పెన్స్ గా మారింది. హమాస్ ఆధ్వర్యంలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ మంగళవారం మధ్యాహ్నం గాజాలో గత 24 గంటల్లో ఇజ్రాయెల్ చేతిలో కనీసం 52 మంది పాలస్తీనియన్లు మరణించారని తెలిపింది. ప్రస్తుతం చర్చలో ఉన్న అమెరికా మద్దతుతో కూడిన కాల్పుల విరమణ ప్రతిపాదన ప్రకారం 60 రోజుల కాల్పుల విరమణ సమయంలో ఐదు దశల్లో హమాస్ 10 మంది బతికి ఉన్న బందీలను, 18 మంది చనిపోయిన బందీల మృతదేహాలను విడుదల చేయనుంది.

**ట్రంప్ కు నోబెల్**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు నెతన్యాహు చెప్పారు, ఇది అమెరికా అధ్యక్షుడి దీర్ఘకాల లక్ష్యం అని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల మధ్య జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు, యుద్ధాలను అడ్డుకున్న ట్రంప్ కు నోబెల్ ఇవ్వాల్సిందేనని చెప్పారు.




# దుబాయ్ గోల్డెన్ వీసా కావాలా?

- **కేవలం రూ.23.30 లక్షలు చెల్లిస్తే చాలు**

టీపీఎన్, దుబాయ్ : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇటీవల ప్రవేశపెట్టిన నామినేషన్ ఆధారిత గోల్డెన్ వీసా చాలా ఆకర్షణీయంగా ఉంది. ఒకేసారి AED 1,00,000 (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దిర్హామ్) సుమారు రూ. 23 లక్షల ఖర్చుతో భారతీయ పౌరులు ఇప్పుడు జీవితకాల నివాసాన్ని పొందగలుగుతారు. ఖరీదైన రియల్ ఎస్టేట్ కొనుగోలు చేయడం లేదా వ్యాపార వెంచర్లలో మూలధనాన్ని వెచ్చించాల్సిన అవసరం లేకుండా అక్కడి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఇప్పుడు ఆ వీసా జారీ విషయంలో కొన్ని మార్పులు చేశారు.

**కొత్తరకం గోల్డెన్ వీసా**

యూఏఈ ప్రభుత్వం కొత్తరకం గోల్డెన్ వీసా పథకాన్ని ప్రారంభించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అందించే గోల్జెన్ వీసాకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉంటుంది.

దుబాయ్ గోల్డెన్ వీస్ పొందాలంటే, స్థిరాస్తిలో కనీసం రూ.20 లక్షలు ఏఈడీ ( భారత కరెన్సీలో రూ.4.66 కోట్లు ) లేదా వ్యాపారంలో పెద్ద మొత్తంలో పెట్టుబడి చేయాల్సి ఉండేది.

ఇప్పుడు అలాంటి నిబంధనలను ఎత్తివేసింది. దుబాయ్ గోల్జెన్ వీసా పొందాలంటే, నామినేషన్ ఆధారిత వీసా పథకం కింద, లక్ష ఏఈడీ ( దాదాపు రూ.23.30 లక్షలు) ఫీజు ద్వారా చెల్లించడం ద్వారా లైఫ్ టైమ్ గోల్డెన్ వీసాను పొందవచ్చు

**ఎలా దరఖాస్తు చేసుకోవచ్చు.**

గోల్డెన్ వీసా దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు... పాస్‌పోర్ట్, ఎడ్యుకేషన్ లేదా ప్రొఫెషన్ , ఆదాయం లేదా పెట్టుబడి , అక్రిడిటేషన్ లేదా సర్వీస్ లెటర్స్ డాక్యుమెంట్స్ సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకునేందుకు ఫీజు AED 2,800 నుండి AED 4,000 వరకు ఉంటుంది. రాబోయే మూడు నెలల్లో 5 వేల మంది భారతీయులు దుబాయ్ గోల్డెన్ వీసా కోసం అప్లై చేసుకునే ఛాన్స్ ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**విదేశాలకు మకాం మారుస్తున్న మిలియనీర్లు**

హెన్లీ ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ రిపోర్ట్ 2024 అంచనా ప్రకారం 2023లో 5,100 మంది భారతీయ మిలియనీర్లు విదేశాల్లో సెటిల్ అయ్యారని తెలిపింది. ఈ ఏడాది 4,300 మందికి పైగా భారతీయ మిలియనీర్లు విదేశాలకు మకాం మార్చే అవకాశం ఉంది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పార్లమెంటులో సమర్పించిన డేటా ప్రకారం, 2011 నుండి 1.6 మిలియన్లకు పైగా భారతీయులు అధికారికంగా విదేశాల్లో సెటిల్ అయ్యారని తెలిపింది.


# టెక్సాస్‌లో వరద విలయం

**టీపీఎన్, టెక్సాస్ :**

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో వనాలు, వరదలు విధ్వంసం సృష్టిస్తున్నాయి. కుండపోత వర్షాలతో నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. కనుచూపు మేర ఎటుచూసినా వరద నీరే కనిపిస్తోంది. కొన్ని గంటల్లోనే రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు అయ్యింది. కొన్ని నెలలకు సరిపడా వర్షం కురిసిందంటే దాని తీవ్రత ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక అధికారులు 100 ఏళ్లలో ఈ స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని చెబుతున్నారు. టెక్సాస్ లో భారీ వర్షాలకు 100 మందికిపై చనిపోయినట్టు నిర్ధారించారు. మరికొంత మంది గల్లంతయ్యారు. వారికి కోసం గాలింపు ముమ్మరం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**టెక్సాస్ వరదలకు మూడు కారణాలు**

ఈ భయంకరమైన వరదలకు ప్రధానంగా మూడు కారణాలు చూపిస్తున్నారు. మెక్సికోలో వర్షాలు, వరదలకు వాతావరణంలో మార్పులు, గాలిలో తేమ ఎక్కువగా ఉండటంతో క్లౌడ్ బరస్ట్ మాదిరిగా నిమిషాల వ్యవధిలోనే కుండపోత వానలు పడ్డాయి. రాబోయే రెండు రోజులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు వాతావరణశాఖ అధికారులు. రాత్రి సమయంలో సెల్ ఫోన్లకు హెచ్చరిక మెసేజ్ లు పంపిస్తున్నామని తెలిపారు. భూమి వేడెక్కుతున్నా కొద్దీ వాతారణంలో అనూహ్య మార్పులు సంభిస్తున్నాయని ..అందుకే అధిక వర్షాలు కురుస్తున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.






# ఆఖర్లో కొనుగోళ్లు.. ఓ మోస్తరు లాభాలు!

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం మోస్తరుగా లాభపడ్డాయి. ఆరంభం నుంచీ రేంజుబౌండ్లోనే కదలాడాయి. అయితే ఆఖర్లో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడంతో కొంతమేర పెరిగాయి. గ్లోబల్ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు రావడం, అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడం, ఇతర దేశాలపై డొనాల్డ్ ట్రంప్ 26% సుంకాలు విధించడమే ఇందుకు కారణాలు. నేటి రాత్రి మినీ డీల్‌పై స్పష్టత రావొచ్చన సూచనలతో ఆఖర్లో పాజిటివ్ సెంటిమెంటు పెరిగింది. మొత్తంగా నిఫ్టీ 61, సెన్సెక్స్ 270 పాయింట్ల మేర లాభపడ్డాయి.

క్రితం సెషన్లో 83,442 వద్ద ముగిసిన బీఎస్ఈ సెన్సెక్స్ మంగళవారం 83,387 వద్ద మొదలైంది. 83,320 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. 83,812 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని అందుకుంది. చివరికి 270 పాయింట్ల లాభంతో 83,712 వద్ద ముగిసింది. 25,427 వద్ద ఓపెనైన ఎన్ఎస్ఈ నిఫ్టీ 25,424 వద్ద కనిష్ఠ, 25,548 వద్ద గరిష్ఠ స్థాయుల్ని అందుకుంది. మొత్తంగా 61 పాయింట్ల లాభంతో 25,522 వద్ద క్లోజైంది. నిఫ్టీ బ్యాంకు 307 పాయింట్లు పతనమై 57,256 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ50లో 28 కంపెనీలు లాభపడగా 22 నష్టపోయాయి. కొటక్ బ్యాంకు, ఎటర్నల్, ఏసియన్ పెయింట్స్, గ్రాసిమ్, ఎన్టీపీసీ టాప్ గెయినర్స్. టైటాన్, డాక్టర్ రెడ్డీస్, సిప్లా, బజాజ్ ఆటో, ట్రెంట్ ఎక్కువ నష్టపోయాయి. నేడు రియాల్టి, సీపీఎస్ఈ, పీఎస్ఈ, ఫైనాన్స్, ప్రైవేటు బ్యాంకు, బ్యాంకు, కమోడిటీస్, ఇన్ఫ్రా, ఎనర్జీ, చమురు సూచీలు ఎగిశాయి. కన్జూమర్ డ్యురబుల్స్, ఫార్మా, హెల్త్‌కేర్, ఆటో, కన్జంప్షన్, తయారీ, ఎంఎన్‌సీ, పీఎస్‌యూ బ్యాంకు సూచీలు ఎరుపెక్కాయి.

ఎన్ఎస్ఈలో నేడు మార్కెట్ బ్రెడ్త్ సెల్లర్లకే అనుకూలంగా ఉంది. మొత్తం 3024 స్టాక్స్ ట్రేడవ్వగా 1352 లాభపడ్డాయి. 1564 నష్టపోయాయి. 52వారాల గరిష్ఠాన్ని 56 షేర్లు, 52వారాల కనిష్ఠాన్ని 40 తాకాయి. అప్పర్ సర్క్యూటును 86, లోయర్ సర్క్యూటును 62 చేరాయి.

డాలరుతో పోలిస్తే రూపాయి 0.2శాతం పెరిగి 85.69 వద్ద స్థిరపడింది. జేన్ స్ట్రీటుపై సెబీ ఆంక్షల నేపథ్యంలో బీఎస్ఈ షేర్లు 13% మేర పతనమయ్యాయి. రెండోరోజు మధ్యాహ్నానికి ట్రావెల్ ఫుడ్ సర్వీసెస్ ఐపీవోకు 22% స్పందన లభించింది. చివరి నాలుగేళ్లలో డెరివేటివ్స్ విభాగంలో రిటైల్ ట్రేడర్స్ రూ.2.87లక్షల కోట్లు నష్టపోయారని సెబీ తెలిపింది. 10.5% వరకు యీల్డు రేటుతో ఎడిల్‌వీస్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.300 కోట్ల విలువైన ఎన్‌సీడీ ఇష్యూ ఆరంభించింది. రూ.1200 కోట్లతో ఇండోర్లో 450 ఎకరాల్లో ఒమాక్స్ భారీ టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేస్తోంది. సెంట్రల్ వేర్‌హౌస్ కార్పొరేషన్‌కు సంబంధించి రైల్‌టెల్ రూ.97 కోట్ల లెటర్ ఆఫ్ ఇంటెంట్ పొందింది.

మూర్తి నాయుడు పాదం
నిఫ్ట్ మాస్టర్
స్టాక్ మార్కెట్ అనలిస్ట్
+91 988 555 9709




## విదర్భ ఇండస్ట్రీస్ పవర్‌ను సొంతం చేసుకున్న అదానీ పవర్

- 2030 నాటికి 30,670 మెగావాట్ల సామర్థ్యం లక్ష్యం

**టీపీఎన్, ముంబై :**

అదానీ పవర్ లిమిటెడ్ (APL) విదర్భ ఇండస్ట్రీస్ పవర్ లిమిటెడ్ (VIPL)ను ₹4,000 కోట్లకు సొంతం చేసుకుని, తన బేస్‌లోడ్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో ముఖ్యమైన అడుగు వేసింది. ఈ సముపార్జనను APL మంగళవారం ఉదయం ధృవీకరించింది. జూన్ 18, 2025న ముంబై బెంచ్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) ఆమోదం తర్వాత, జూలై 7న ఈ సముపార్జన అమలు పూర్తయింది.

మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లా బుటిబోరిలో 2×300 మెగావాట్ల కోల్‌ఫైర్డ్ పవర్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్న VIPL, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్ (IBC) కింద కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ (CIRP)లో ఉంది.

ఈ సముపార్జనతో అదానీ పవర్ యొక్క మొత్తం కార్యాచరణ సామర్థ్యం ఇప్పుడు 18,150 మెగావాట్లకు చేరింది. నిర్వహణలో లోపాలున్న లేదా ఒత్తిడిలో ఉన్న ఆస్తులను ఉత్పాదక విద్యుత్ జనరేటర్లుగా మార్చడం తమ లక్ష్యంతో ఈ సముపార్జన సరిపోతుందని కంపెనీ పేర్కొంది.

"ఒత్తిడిలో ఉన్న ఆస్తుల పునరుద్ధరణ ద్వారా విలువను సృష్టించే మా ప్రయాణంలో ఈ సముపార్జన కీలక మైలురాయి," అని అదానీ పవర్ లిమిటెడ్ సీఈఓ ఎస్‌బీ ఖ్యాలియా అన్నారు. "మా పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తున్నప్పుడు, 'అందరికీ విద్యుత్' అనే భారతదేశ విజన్‌కు మద్దతు ఇస్తూ, స్థిరమైన అభివృద్ధికి నమ్మకమైన, సరసమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాము."

APL బ్రౌన్‌ఫీల్డ్ అప్‌గ్రేడ్‌లు మరియు గ్రీన్‌ఫీల్డ్ అభివృద్ధి ద్వారా దూకుడుగా విస్తరిస్తోంది. ప్రస్తుతం కంపెనీ మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ఆరు 1,600 మెగావాట్ల అల్ట్రాసూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్‌లను, ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఒక గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్‌ను నిర్మిస్తోంది. అదనంగా, ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బాలో 1,320 మెగావాట్ల సూపర్‌క్రిటికల్ పవర్ ప్లాంట్‌ను పునరుద్ధరిస్తోంది.

2030 నాటికి అదానీ పవర్ 30,670 మెగావాట్ల కార్యాచరణ సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది, దీనితో భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ బేస్‌లోడ్ విద్యుత్ ఉత్పత్తి కంపెనీగా స్థానం పొందనుంది.




## WNSను సొంతం చేసుకున్న క్యాప్‌జెమినీ

**టీపీఎన్, పారిస్/ ముంబై :**

క్యాప్‌జెమినీ భారత సంతతికి చెందిన బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ (BPM) సంస్థ WNSను $3.3 బిలియన్ల నగదుకు సొంతం చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ చర్య గ్లోబల్ కన్సల్టింగ్ మరియు టెక్ సర్వీసెస్ రంగంలో సంచలనం సృష్టించవచ్చని, ముఖ్యంగా బిగ్ 4 — డెలాయిట్, PwC, EY, మరియు KPMG — ఆధిపత్యానికి సవాలు విసరవచ్చని విశ్లేషకులు అంటున్నారు.

ఈ ఒప్పందం రెండు సంస్థల బోర్డుల ఏకగ్రీవ ఆమోదంతో 2025 చివరి నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. క్యాప్‌జెమినీ NYSEలో లిస్ట్ అయిన WNSకు షేరుకు $76.50 చెల్లిస్తుంది, ఇది దాని 90రోజుల సగటు షేరు ధర కంటే 28% ప్రీమియం.

పరిశ్రమ నిపుణులు ఈ సముపార్జన టెక్ మరియు BPM రంగాలలో కొత్త ఏకీకరణ తరంగానికి నాంది పలికవచ్చని, ముఖ్యంగా సంస్థలు కృత్రిమ మేధస్సు (AI) యొక్క విస్తృత ప్రభావానికి సిద్ధమవుతున్నాయని అంటున్నారు.

"ఇది బిగ్ 4తో పోటీపడడంలో క్యాప్‌జెమినీకి శక్తివంతమైన కొత్త స్థానాన్ని ఇస్తుంది," అని HFS రీసెర్చ్ CEO ఫిల్ ఫెర్ష్ట్ అన్నారు. "WNS ఏకీకరణ AIనడిచే పరివర్తన నుంచి ఉద్భవిస్తున్న $1.5 ట్రిలియన్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని సర్వీసెస్‌ఆస్‌సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అభివృద్ధి చేయడానికి ఆదర్శవంతమైన వేదికను సృష్టించవచ్చు."

ఎవరెస్ట్ గ్రూప్ వ్యవస్థాపకుడు పీటర్ బెండోర్‌సామ్యూల్ ఈ చర్యను "క్యాప్‌జెమినీ యొక్క సముపార్జననడిచే వృద్ధి మోడల్‌కు తిరిగి రాక" అని పిలిచారు మరియు ఇది పరిశ్రమ అంతటా వ్యూహాత్మక విలీనాలు మరియు సముపార్జనల గొలుసు ప్రతిచర్యను ప్రేరేపించవచ్చని అన్నారు. WNS లోతైన డొమైన్ నైపుణ్యం, ఉత్తర అమెరికా మరియు UKలో బలమైన క్లయింట్ బేస్, మరియు 2017లో డెనాలి సముపార్జన నుంచి వచ్చిన వ్యూహాత్మక సోర్సింగ్ సామర్థ్యాలను తీసుకువస్తుంది. క్యాప్‌జెమినీ ఇప్పుడు సాంప్రదాయ ఆటగాళ్ల కంటే తక్కువ ధరల వద్ద ఎండ్‌టుఎండ్ పరివర్తన సేవలను అందించగలదని విశ్లేషకులు అంటున్నారు.

క్యాప్‌జెమినీ CEO ఐమాన్ ఎజ్జత్ ఈ ఒప్పందం AIశక్తితో కూడిన "ఇంటెలిజెంట్ ఆపరేషన్స్"లో గ్రూప్‌ను నాయకత్వం వహించేలా చేస్తుందని, అయితే WNS CEO కేశవ్ ఆర్. మురుగేష్ సంస్థలు ఇప్పుడు "ఆటోమేషన్ నుంచి ఆటోనమీకి" AIని కేంద్రంగా చేరుతున్నాయని అన్నారు.

## FY25లో 41% పెరిగిన వ్యక్తిగత ట్రేడర్ల నష్టాలు

**టీపీఎన్, ముంబై :**

భారతదేశ ఈక్విటీ డెరివేటివ్స్ సెగ్మెంట్ (EDS)లో వ్యక్తిగత ట్రేడర్లు FY25లో భారీగా ₹1.06 లక్షల కోట్ల నికర నష్టాన్ని చవిచూశారని, ఇది FY24లో ఉన్న ₹74,812 కోట్లతో పోలిస్తే 41% పెరుగుదలను సూచిస్తుందని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఇటీవలి అధ్యయనం వెల్లడించింది.

డిసెంబర్ 2024 నుంచి మే 2025 వరకు ట్రేడింగ్ కార్యకలాపాలను విశ్లేషించిన ఈ అధ్యయనం, మొత్తం మార్కెట్‌లో సుమారు 107 లక్షల ట్రేడర్లలో, EDSలో 96 లక్షల మంది విశిష్ట ట్రేడర్లను సిబ్బంది 13 ప్రముఖ స్టాక్ బ్రోకర్ల డేటా ఆధారంగా పరిశీలించింది. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (F&O) ట్రేడింగ్ రిటైల్ ఇన్వెస్టర్లలో పెరుగుతున్న ఆదరణ ఉన్నప్పటికీ, సెబీ అధ్యయనం ప్రకారం చాలా మంది పాల్గొనేవారికి రిస్క్‌లు రివార్డులను అధిగమిస్తున్నాయి. FY25లో ఆశ్చర్యకరంగా 91% వ్యక్తిగత ట్రేడర్లు నికర నష్టాలను నమోదు చేశారు, ఇది మునుపటి ఆర్థిక సంవత్సరంతో దాదాపు మార్పు లేని శాతం.

"వ్యక్తిగత ట్రేడర్ల నికర నష్టాలు 41% పెరిగి, ట్రాన్సాక్షన్ ఖర్చులను కూడా లెక్కించిన తర్వాత FY25లో ₹1,05,603 కోట్లకు చేరాయని అధ్యయనం సూచిస్తుంది," అని సెబీ పేర్కొంది.

సామాజిక మాధ్యమ ట్రెండ్‌లు, త్వరిత లాభాల మాయలో ఊగిసలాడే అనుభవం లేని రిటైల్ ఇన్వెస్టర్ల ఊహాగాన ట్రేడింగ్‌లో వేగవంతమైన పెరుగుదలపై పెరుగుతున్న ఆందోళనల నడుమ ఈ తాజా డేటా వెలుగులోకి వచ్చింది. డెరివేటివ్ మార్కెట్‌లు హెడ్జింగ్ మరియు రిస్క్ మేనేజ్‌మెంట్‌కు అవసరమైనవి అయినప్పటికీ, తగిన జ్ఞానం లేదా మూలధనం లేని వ్యక్తిగత ఇన్వెస్టర్లకు గణనీయమైన రిస్క్‌లను కలిగి ఉన్నాయని సెబీ నిరంతరం హెచ్చరిస్తోంది.

ఈ ఫలితాలు అధికరిస్క్ F&O ట్రేడింగ్‌లో అతిగా రిటైల్ పాల్గొనడాన్ని అరికట్టడంపై జరుగుతున్న నియంత్రణ చర్చలకు తక్షణ ప్రాధాన్యతను జోడించనున్నాయి. సెబీ కఠినమైన రిస్క్ డిస్క్లోజర్‌లు, అధిక మార్జిన్‌లు, ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకుంటూ చిన్న ఇన్వెస్టర్లను డెరివేటివ్స్ స్పేస్‌లో అస్థిర నష్టాల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకోవచ్చని తెలుస్తోంది.







## భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం?

**టీపీఎన్, న్యూఢిల్లీ :**

భారతదేశం అమెరికాతో వాణిజ్య మంగళవారం నాటికి ఖరారు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ప్రస్తుత ఒప్పంద నిబంధనలు భారత్ ఆశించిన స్థాయికి సరిపడకపోతే ఈ గడువు ఆగస్టు 1 వరకు పొడిగించవచ్చని సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఏప్రిల్ 2 సుంకాల ప్రణాళిక—'లిబరేషన్ డే' సుంకాలు అని పిలవబడే—పై 90 రోజుల విరామాన్ని ప్రకటించారు, ఇది కొన్ని దిగుమతులపై 40% వరకు సుంకాలను విధించింది. ఒప్పందం లేకపోతే, జూలై 8 అర్ధరాత్రి విరామం ముగిసిన తర్వాత భారత ఎగుమతులపై సుమారు 26% సుంకాలు విధించబడవచ్చు.


అయితే, జాతీయ ప్రయోజనాలకు సరిపడని ఒప్పందంలోకి తొందరపడమని భారత అధికారులు తెలిపారు. "మేము ఇప్పటికీ జూలై 8 గడువులో పనిచేస్తున్నాము," అని ఒక సీనియర్ ప్రభుత్వ అధికారి అన్నారు, "కానీ నిబంధనలు సరిపడకపోతే, ఆగస్టు 1 వరకు పొడిగించిన కాలపరిమితి ఉపయోగించవచ్చు." గమనస్వరూపంగా, అమెరికా నుంచి అధికారిక సుంక హెచ్చరిక లేఖలు అందుకున్న 14 దేశాల జాబితాలో భారత్ లేదు.

అధ్యక్షుడు ట్రంప్ భారత్‌తో చర్చలు కొనసాగుతున్నాయని ధృవీకరిస్తూ, "మేము భారత్‌తో ఒప్పందం కుదుర్చుకోవడానికి దగ్గరలో ఉన్నాము," అని అన్నారు. యూకే మరియు చైనాతో ఒప్పందాలు కుదిరినప్పటికీ, చర్చలు విఫలమైతే ఇతర దేశాలపై సుంకాలు విధించవచ్చని ఆయన జోడించారు.

భారత్‌తో ఒక చిన్న వాణిజ్య ఒప్పందం కొన్ని నెలలుగా చర్చలో ఉంది. స్పెషల్ సెక్రటరీ రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని భారత చర్చకుల బృందం ఇటీవల అమెరికా నుంచి తిరిగ విజయవంతంగా తిరిగి వచ్చి, భారత్ యొక్క తుది ప్రతిపాదనలను సమర్పించింది. భారత్ తన స్థానాన్ని మరింత సవరించదని భావిస్తున్నారు.

ప్రధాన అంశాలు ఇంకా అడ్డంకిగా ఉన్నాయి: అమెరికా జన్యుపరంగా సవరించిన (GM) ఉత్పత్తులైన సోయాబీన్ మీల్ మరియు DDGS, అలాగే అమెరికా ఆవు పాల దిగుమతులను అనుమతించాలని కోరుకుంటోంది, ఇవి భారత్ ప్రజారోగ్యం మరియు దేశీయ సున్నితత్వాల కారణంగా చారిత్రాత్మకంగా వ్యతిరేకించింది.

ఈరాత్రి ఒప్పందం కుదిరినా లేదా వాయిదా ఉన్నా, భారతదేశం తన ప్రధాన ప్రయోజనాలను రక్షించుకోవడంలో దృఢంగా ఉంది.





# ఇదేం టాలెంట్ బ్రో..
## జుగాడ్ బాప్‌కే బాప్ లా ఉందే..

అబ్బాయిలకి కార్లంటే పిచ్చి అనే విషయం చాలా మందికి తెలుసు. కొంతమంది తమకు నచ్చిన కార్ ని కొనేయాలని చాలా కష్టపడుతుంటారు. కానీ మరి కొంతమంది స్టార్స్ అయితే చాలా ఈజ్ తో తమ ఫేవరెట్ కార్లను కొనేస్తారు. కానీ కాస్ట్లీ స్పోర్ట్స్ కారు కొనడానికి మీ దగ్గర డబ్బు లేకపోతే ఏమీ జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? బిబిన్ అనే వ్యక్తి దానికి సొల్యూషన్ కనుగొన్నాడు. కేరళకు చెందిన ఈ మెకానిక్ లగ్జరీ కార్ లంబోర్గిని దేశీ వెర్షన్‌ను తయారు చేసి నెటిజన్స్ ను సర్ ప్రైజ్ చేశారు. అతడు తయారు చేసిన అద్భుతమైన కారుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా షేక్ చేస్తుంది. ఈ అల్టిమేట్ క్రేజీ ప్రాజెక్ట్ లో తాను దాదాపు మూడు సంవత్సరాల క్రితం పనిచేయడం ప్రారంభించానని బిబిన్ చెప్పాడు. లంబోర్గిని దేశీ వెర్షన్ ను ప్రొడక్ట్ ను స్టార్ట్ చేయడానికి బిబిన్ స్క్రాప్ మెటీరియల్‌ను ఉపయోగించాడు. అవును, మీరు విన్నది నిజమే. అతను సమీపంలోని స్క్రాప్ యార్డ్ నుండి జంక్ పార్ట్‌లను, లోకల్ గా దొరికే హార్డ్‌వేర్ షాప్స్ నుండి ఇతర వస్తువులను కలెక్ట్ చేసి మరీ ఈ కారును తయారు చేశాడు. ఇది మీకు వింతగా అనిపించవచ్చు, కానీ అతను కారుకు నిజమైన లంబోర్గిని లుక్ ఇవ్వడానికి దాని బయటి బాడీపై కార్డ్ బోర్డ్ ను కూడా ఉపయోగించాడు. దీనితో పాటు, అతను మెటల్ పైపులు, ఫైబర్‌గ్లాస్ వంటి పదార్థాలను ఉపయోగించి తన బడ్జెట్‌ను కూడా నియంత్రణలో ఉంచుకున్నాడు. ఒక కంపెనీలో నాణ్యత హామీ విభాగంలో పనిచేసే బిబిన్, పరిమిత నిధులు, సమయం లేకపోవడం వల్ల తాను కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నానని, కానీ కారును తయారు చేయడం మాత్రం వదులుకోలేదని చెప్పాడు. తన దేశీ వెర్షన్ లంబోర్గిని పనిని ఇప్పటివరకు 80% పూర్తి చేశాడని, దానికోసం దాదాపు ఒకటిన్నర లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చాడు. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, లంబోర్గిని చక్రాలు బడ్జెట్ లో లేవు. దీంతో బిబిన్ తన లగ్జరీ కారుకు లోకల్ చక్రాల్ని యాడ్ చేయాలని డిసైడ్ చేసుకున్నాడు. దీని కోసం చాలా డీటైలింగ్ తో మారుతి ఆల్టో చక్రాలను ఉపయోగించాడు. ఇది మాత్రమే కాదు, అతను మొత్తం కారును చక్రాల పరిమాణానికి అనుగుణంగా తిరిగి డిజైన్ చేశాడు. సోషల్ మీడియా వినియోగదారులు మెకానిక్ తన కలను నెరవేర్చుకోవడానికి చేసిన కృషిని, కమిట్‌మెంట్ ను ప్రశంసిస్తున్నారు. యూట్యూబర్ అరుణ్ స్మోకీ బిబిన్‌ను ఇంటర్వ్యూ చేశాడు. అతని స్టోరీ ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా వేలాది మందికి చేరుకుంది. దీంతో నెటిజన్స్ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. బిబిన్ టాలెంటెడ్ మాత్రమే కాదు, అతని అంకితభావం కూడా ప్రశంసనీయం అని పోస్టులు పెడుతున్నారు. దీంతో పాటు బిబిన్ చేసిన ఈ కార్ మాత్రం తెగ వైరల్ అయిపోతుంది.




# వామ్మో.. బతికి ఉన్న బొద్దింకని ఏం చేసిందంటే?

ప్రతిరోజూ సోషల్ మీడియాలో మనకి బోలెడన్నీ వైరల్ వీడియోలు కనిపిస్తూ ఉంటాయి. వీటిల్లో ఎక్కువగా ఫన్ క్రియేట్ చేసే వీడియోలు, అలాగే కొన్ని రకాలుగా జంతువులకు సంబంధించిన వీడియోలు ఎక్కువగా వైరల్ అవుతూ ఉంటాయి. కొందరు ప్రజలు చేసే వింత పనుల వల్ల కూడా కొన్ని వీడియోలు వైరల్ అవుతుండడం ప్రతిరోజు గమనిస్తూనే ఉంటాము. గతంలో కూడా చాలా రకాల యానిమల్ రిలేటెడ్ వీడియోలు వైరల్ అవ్వడం.. మనం షాక్ తో పాటు సర్ ప్రైజ్ అవ్వడం చూస్తూనే ఉంటాం. అలాంటి ఓ వీడియో లేటెస్ట్ గా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. నిజానికి చాలామంది బొద్దింకను చూడగానే అదేదో.. పులులను చూసినట్లుగా తెగ భయపడిపోతారు. ముఖ్యంగా అమ్మాయిలు అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ఇలా ఉండగా.. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలో ఘటన చూస్తే నోట మాట రాదు. ఎందుకంటే, ఓ మహిళ ఓ రెస్టారెంట్లో బర్గర్ తింటూ ఉంటుంది. అలా ఆమె ప్రశాంతగా కూర్చొని బర్గర్ తింటున్న సమయంలో ఆమె కూర్చున్న టేబుల్ పై బొద్దింక అటుగా పాకుతూ వెళ్తోంది. సరిగ్గా ఆమె తింటున్న ప్లేట్ పక్కకు వచ్చి ఆగిపోతుంది. అది గమనించిన ఆ అమ్మాయి అస్సలు లేట్ చేయకుండా ఆ బతికి ఉన్న బొద్దింకను ఓ చేత్తో పట్టుకొని దానిని ఆ బర్గర్ లో పెట్టింది. అంతటితో ఊరుకుందా అంటే లేదు. ఆ బర్గర్ ను ఏదో నాన్ వెజ్ బర్గర్ అనుకొని అమాంతం తినడం మొదలుపెట్టేసింది. ఈ వీడియోని చూసిన నెటిజన్స్ సోషల్ మీడియాలో తెగ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఓరి దేవుడా ఇటువంటి అమ్మాయిలు కూడా ఉన్నారా..? అంటూ కొందరు కామెంట్ చేస్తుండగా.. మరి కొందరేమో ఇది మనకు కొత్తగా అనిపించవచ్చు..కొన్ని దేశాల్లో ఇది కామన్ అంటూ మరికొందరు కామెంట్ చేస్తున్నారు. మరికొందరేమో నాకు ఈ వీడియో చూసిన వెంటనే వాంతులు అయ్యాయి అని కామెంట్ చేశారు. అయితే, ఈ వీడియో నిజంగా జరిగిందా? లేదా ఎడిట్ చేశారా? అనేది క్లియర్ గా తెలియకపోయినా.. చూడటానికి మాత్రం చాలా ఇబ్బందిగా ఉంది. కానీ నెటిజన్స్ విషయంలో వైరల్ చేయడంలో మాత్రం ఫుల్ గా సక్సెస్ అయ్యింది. ఇక నెటిజన్లు ఎవరి స్టైల్ లో వాళ్లు రెస్పాన్డ్ అవుతున్నారనుకోండి. ఏది ఏమైనా ఇలా బ్రతికే ఉన్న పురుగుల్ని, బొద్దింకల్ని అలా తినే ఫుడ్ లో పెట్టుకుని మరీ తినాలంటే కాస్త సాహసమే. లేదా ఇలా ఏదైనా వైరల్ అవ్వాలనుకునే ఇంటెన్షన్ ఉన్నప్పుడు ట్రై చేస్తున్నవాళ్లు కూడా రీసెంట్ టైమ్ లో చాలా మంది కనిపిస్తున్నారు కాబట్టి ఇంకా ఇలాంటి వాటికి ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదులే అంటూ లైట్ చేసుకుని.. వీడియోని ఎంజాయ్ చేస్తున్నవాళ్లు కూడా ఉన్నారు. అందులోనూ ఈ మధ్యకాలంలో రీల్స్ కోసం, వ్యూస్ కోసం ప్రాణాల్ని కూడా లెక్కచేయని వాళ్లు చాలామందే ఉన్నారు.

# వన్ ప్లస్ బంపర్ ఆఫర్.. ఏకంగా 6 ఇయర్స్ అప్డేట్స్



మోస్ట్ పాపులర్ మొబైల్ కంపెనీ వన్‌ప్లస్ ఒకేరోజు రెండు ఫోన్లను లాంచ్ చేసి యూజర్స్ ని సర్ ప్రైజ్ చేసింది. వన్ ప్లస్ నార్డ్ 5 అండ్ నార్డ్ సీఈ 5 పేరుతో మిడ్‌రేంజ్ ఫోన్లను తీసుకొచ్చింది. బిగ్ బ్యాటరీ, 80W ఫాస్ట్ ఛార్జింగ్ ఫెసిలిటీస్ ఇందులో ఉన్నాయి. నాలుగు ఆండ్రాయిడ్ అప్డేట్స్ తో పాటు, ఆరేళ్ల సెక్యూరిటీ అప్డేట్స్ తో ఈ ఫోన్లను తీసుకురావడం హైలెట్. ఈ రెండు ఫోన్లలోనూ ఏఐ ఫీచర్లను యాడ్ చేశారు. అలర్ట్ స్లయిడర్ ప్లేస్ లో కొత్తగా ఇందులో ప్లస్ కీ ని అమర్చారు. వీటితో పాటు వన్‌ప్లస్ బడ్స్ 4ని కూడా కంపెనీ లాంచ్ చేసింది. వన్‌ప్లస్ నార్డ్ 5లో 6.83 అంగుళాల అమోలెడ్ 1.5K, 144 Hz డిస్‌ప్లే ఇచ్చారు. స్నాప్ డ్రాగన్ 8ఎస్ జన్ 3 ప్రాసెసర్ ను అమర్చారు. వెనుకవైపు 50 ఎంపీ సోనీ ఎల్‌వైటీ 700 మెయిన్ కెమెరా ఇచ్చారు. ఇది ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ తో వస్తోంది. దీంతో పాటు 8 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. 50 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. 6,800 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. 80W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. ఆండ్రాయిడ్ 15తో కూడిన ఆక్సిజన్ ఓఎస్ 15తో పనిచేస్తుంది. వైఫై 6, ఎన్‌ఎఫ్‌సీ, ఇన్ డిస్‌ప్లే ఫింగర్‌ప్రింట్ సెన్సర్, ఐఆర్ ట్రాన్స్‌మిటర్ వంటి సదుపాయాలు ఇందులో ఉన్నాయి. ఐపీ 65 రేటింగ్‌తో వస్తున్న ఈ ఫోన్ బరువు 211 గ్రాములు. వన్‌ప్లస్ నార్డ్ సీఈ5లోనూ 6.83 అంగుళాల అమోలెడ్ 1.5k, 144 Hz డిస్‌ప్లేను ఇచ్చారు. ఇందులో మీడియాటెక్ డైమెన్‌సిటీ 8350 ప్రాసెసర్‌ను అమర్చారు. వెనుకవైపు 50 ఎంపీ సోనీ ఎల్‌వైటీ 600 ప్రధాన కెమెరా ఇచ్చారు. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో వస్తోంది. 8 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. సెల్ఫీల కోసం 16 ఎంపీ కెమెరా ఉంది. ఇందులో 7,100 ఎంఏహెచ్ బ్యాటరీ ఇచ్చారు. ఇది కూడా 80W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. ఔటాఫ్ ది బాక్స్ ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఆక్సిజన్ ఓఎస్ 15తో పనిచేస్తుంది. ఇందులోనూ ఇన్‌డిస్‌ప్లే ఫింగర్‌ప్రింట్ సెన్సర్, ఐఆర్ ట్రాన్స్‌మిటర్ ఉన్నాయి. దీని బరువు 199 గ్రాములు. వన్‌ప్లస్ నార్డ్ 5 మూడు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.31,999 కాగా.. 12జీబీ+256జీబీ వేరియంట్ ధర రూ.34,999, 12జీబీ+ 512జీబీ వేరియంట్ ధర రూ.37,999గా కంపెనీ నిర్ణయించింది. నార్డ్ 5 డ్రై ఐస్, మార్బుల్ సాండ్, ఫాంటమ్ గ్రే రంగుల్లో లభిస్తుంది. జులై 9 నుంచి విక్రయానికి రానుంది. ఇక వన్‌ప్లస్ సీఈ 5 కూడా మూడు వేరియంట్లలో లభిస్తోంది. 8 జీబీ+12జీబీ వేరియంట్ ధర రూ.24,999గా నిర్ణయించారు. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.26,999గానూ, 12జీబీ+ 256జీబీ వేరియంట్ ధరను రూ.28,999గానూ నిర్ణయించారు. బ్లాక్ ఇన్ఫినిటీ, మార్బుల్ మిస్ట్, నెక్సస్ బ్లూ రంగుల్లో లభిస్తుంది. సీఈ 5 జులై 12 నుంచి సేల్ కి రానుంది. పలు వెబ్ సైట్స్‌లో ఈ ఫోన్లు అవైలబుల్ గా ఉంటాయి.



# వైరల్ బ్యూటీ హ్యాక్ ను మీరు ట్రై చేశారా?

ఎక్కువగా నిద్ర పోయినా లేదా నిద్ర సరిగ్గా పట్టకపోయినా ఫేస్ ఉబ్బినట్టు అవుతుంది. ఇలా ఎంతోమందికి జరిగే ఉండొచ్చు. ఆ ముఖం మీద ఉన్న పఫ్ఫీనెస్ ను తగ్గించుకోవడానికి ఇప్పుడు ఒక బ్యూటీ హ్యాక్ వైరల్ గా మారింది. చెవులకి రబ్బర్ బ్యాండ్‌లు పెట్టుకోవడం ద్వారా ముఖంపై ఉన్న ఈ పఫీనెస్ ను తగ్గించుకోవచ్చని ఇన్ ఫ్లూయన్సర్లు చెబుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ మలైకా అరోరా తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ లో ఒక టిప్ ను షేర్ చేసుకుంది. తన ఫేస్ ఉబ్బినట్టుగా ఉందని, దాన్ని సరి చేసుకోవడానికి చెవులకు రబ్బర్ బ్యాండ్ లు పెట్టుకుంటున్నట్టు చెప్పింది. ఇప్పుడు ఇన్ స్టాగ్రామ్, టిక్ టాక్‌లో ఈ బ్యూటీ హ్యాక్ ఎంతో వైరల్‌గా మారింది. అయితే ఇలా చెవులకు రబ్బర్ బ్యాండ్ పెట్టుకోవడం ద్వారా ముఖాన్ని అందంగా మార్చుకోవచ్చా? పఫీనెస్‌ను తగ్గించుకోవచ్చా? నిజంగా ఇది వర్క్ అవుతుందా లేదా అనేది ఇప్పుడు డీటైల్డ్ గా తెలుసుకుందాం. చెవులకు రెండు రబ్బర్ బ్యాండ్లను పెట్టడం వల్ల చెవులలోని కొన్ని కీ పాయింట్లు పై తేలికపాటిగా ఒత్తిడి పెరుగుతుంది. ఇది ముఖంలో వచ్చిన ఛేంజెస్ పై ఎఫెక్ట్ చూపిస్తుంది. ముఖంలో చేరిన ఎడిషనల్ లిక్విడ్ ను బయటకు పంపేందుకు ఇది ఉపయోగపడుతుంది. ముఖంపై ఉన్న ఈ అదనపు లిక్విడ్ బయటికి పోతే ముఖం పైన ఉన్న ఉబ్బుతనం తగ్గిపోతుంది. అప్పుడు ముఖం అందంగా అనిపిస్తుంది. చెవులకు రబ్బర్ బ్యాండ్‌లు పెట్టిన తర్వాత అక్కడ చర్మం కాస్త బిగుతుగా, ఎర్రగా మారడం గమనిస్తారు. ఆ ప్లేస్ లో రక్తప్రసరణ తగ్గి కాస్త చికాకుగా అనిపిస్తుంది. అయితే ఇది పూర్తిగా టెంపరరీ. కొన్ని నిమిషాలలో ఆ రబ్బర్ బ్యాండ్లను తీసేయవచ్చు. ఈ బ్యూటీ హ్యాక్ వల్ల జరిగే ప్రమాదం ఏమీ లేదు. కాకపోతే చెవులు చుట్టూ బిగుతుగా, రబ్బర్ బ్యాండ్ పెట్టడం వల్ల చికాకుగా అనిపిస్తుంది. ఎర్రగా మారుతుంది అక్కడ బ్లడ్ సర్కులేషన్ కు బ్రేక్ పడుతుంది. ఒకవేళ ఇలా చేయడం మీకు రిస్క్ అనిపిస్తే.. ముఖం మీద ఉన్న పఫ్ఫీనెస్‌ను తగ్గించుకోవడానికి కొన్ని రకాల టిప్స్ ని ఫాలో అవ్వచ్చు.. అవేంటంటే.. ముఖానికి ఐస్ క్యూబ్స్ రాయడం వల్ల కొంతవరకు ముఖంపై ఉబ్బుతనం తగ్గుతుంది. అలాగే ఎక్కువ నీటిని తాగడం ద్వారా కూడా ఈ సమస్య కొంతవరకు తగ్గే అవకాశం ఉంది ముఖ్యంగా ఉప్పును ఆహారంలో తగ్గిస్తే ముఖం ఉబ్బడం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే లింఫాటిక్ డ్రైనేజ్ మసాజ్ చేయడం కూడా మంచిది. అలాగే రాత్రిపూట కంటి నిండా నిద్రపోవాలి. ముఖ్యంగా తలను కొంచెం ఎత్తుగా ఉండేలా తలగడను పెట్టుకోవడం మంచిది. మలైకా అరోరా పాటించిన రబ్బర్ బ్యాండ్ బ్యూటీ చిట్కా ను మీకు ఫాలో అవ్వాలి అనిపిస్తే... రెండు చెవులకు రెండు రబ్బర్ బ్యాండ్లను పెట్టుకొని ఐదు నిమిషాలు పాటు ఉండండి. ఐదు నిమిషాల్లో మీరు ఏ పనులు చేసుకున్నా సమస్య లేదు. ఆ తర్వాత తీసేయండి. ఇంకా ఈ సిట్యూవేషన్ సీరియస్ గా ఉందనిపిస్తే.. ఫ్యామిలీ డాక్టర్ ను కన్సల్ట్ చేయండి.



# ప్రెగ్నెంట్స్ నిజంగానే అధికంగా ఫుడ్ తినాలా ?

డాక్టర్స్ సలహా..

ప్రెగ్నెన్సీ టైమ్‌లో లేడీస్ ఎంత జాగ్రత్తగా ఉంటే పుట్టే బిడ్డ అంత ఆరోగ్యంగా ఉంటారు. చాలామంది తెలిసి తెలియక కొన్ని తినకూడనివి ఎక్కువగా తింటారు. దానివల్ల వారి ఆరోగ్యం కూడా పాడవుతుంది. డెలివరీ తర్వాత కోలుకోవడానికి చాలా టైమ్ పడుతుంది. ప్రెగ్నెన్సీ సమయంలో చేయకూడని నాలుగు తప్పులేంటో ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటంటే.. చాలా మంది ప్రెగ్నెంట్ గా ఉన్న వాళ్లకి.. ఇంట్లో వాళ్లు ఎప్పుడూ ఏదో ఒకటి పెడుతూనే ఉంటారు. వాళ్లు తింటూనే ఉంటారు. మీరు వద్దన్నా.. వాళ్లు కామన్‌గా చెప్పే మాట ఇదే.. ఇపుడు నువ్వు ఇద్దరికి సరిపోయే ఆహారం తినాలి అని. పోషకాల విషయంలో అది నిజమే కానీ, ఆహారం ఎక్కువగా తీసుకోవడం మాత్రం అవసరం లేదు. ఎక్కువ ఫుడ్ తినడం వల్ల బరువు ఎక్కువగా పెరుగుతారు. దానివల్ల షుగర్, హై బ్లడ్ ప్రెజర్ లాంటి సమస్యలు రావచ్చు. అమెరికన్ కౌన్సిల్ ఆఫ్ గైనకాలజిస్ట్ ప్రకారం.. ప్రెగ్నెన్సీ ఫస్ట్ ట్రైమిస్టర్ లో మన శరీరానికి మామూలు సమయం కన్నా ఎక్కువ కేలరీలు అవసరం లేదు. మహిళలు రెగ్యులర్ గా తీసుకునే ఆహారం సరిపోతుంది. అలాగే వాంతులు, తల తిరగడం వంటి సమస్యల వల్ల సరిగ్గా ఆహారం తీసుకోకపోయినా వారు తీసుకునే కొద్దిపాటి ఆహారం బేబి ఎదుగుదలకు సరిపోతుంది. సెకండ్ ట్రైమిస్టర్ లో మాత్రం రోజుకు 300 కేలరీలు అవసరమవుతాయి. దానికోసం కూడా రోజుకు ఒకసారి అదనంగా ఒక స్నాక్ తినడం లేదా ఒక కప్పు పెరుగు లేదా యోగర్ట్, ఆహారంలో చికెన్ చేర్చుకుంటే చాలు. ఇక థర్డ్ ట్రైమిస్టర్ లో 300 500 kcal రోజుకు అవసరం. ఆకలి కూడా ఎక్కువగా అనిపిస్తుంది కాబట్టి రోజూవారీ ఆహారంలో మరొక అదనపు స్నాక్ ఏదైనా చేర్చుకుంటే చాలు. ఎంత తింటున్నామన్నది కాదు, ఏం తింటున్నామో ముఖ్యం. బరువు పెరుగుతామనే భయం లేకుండా పోషకాలున్న ఆహారం తీసుకోవాలి. ఎక్కువ పంచదార ఉన్న డ్రింకులు, ప్యాక్ చేసి నిల్వ చేసిన చిరుతిండ్ల జోలికి పోకూడదు. దానికి బదులు చిరుధాన్యాలు, ఇంట్లో చేసిన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి. వైద్యుల సలహాతో వ్యాయామం చేయడం చాలా మంచిది. అలాగే వ్యాయామం చేసేటపుడు ఖాళీ కడుపుతో కన్నా కనీసం అరగంట ముందు ప్రొటీన్, కార్బోహైడ్రేట్లున్న స్నాక్స్ తీసుకోవాలి. యోగర్ట్‌లో యాపిల్ ముక్కలు, అరటిపండ్లు పీనట్ బటర్ కలిపి తీసుకున్నా మంచిదే. ఉదయం లేవగానే వాంతులు, తల తిరగడం లాంటి సమస్యలుండొచ్చు. వాటివల్ల ఒత్తిడి తీసుకోకండి. కొన్నిసార్లు కొన్నింటి వాసనలు నచ్చక పోషకాలున్నా వాటిని పక్కన పెట్టేస్తారు. ఎలాంటి పోషకాలు లేని ఆహారం నోటికి రుచికి ఉందని ఎక్కువగా తినేస్తారు. ఈ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలి. దానికి బదులుగా సమస్య కాస్త నియంత్రణలో ఉంచుకునే ప్రయత్నం చేయాలి. వాసనలు పడకపోతే ఉడికించిన కూరగాయలు, పాస్తా, చికెన్, చేపలు ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇంకా మీకు ఎడిషనల్ గా తీసుకోవాలంటే సీజనల్ ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్స్ తీసుకుంటే సరిపోతుంది. ఏదైనా అతి అనేది మంచిది కాదు. అలాగే అస్సలు ఫుడ్ తీసుకోకుండా ఉండటం కూడా మంచిది కాదు. కాబట్టి ఫుడ్ ను బ్యాలెన్స్ చేసుకుంటూ ఉండాలి.




# అర్ష్ దీప్ ఎంట్రీ.. స్పెషలిస్ట్ బ్యాటర్లు?

ఎడ్జ్ బాస్టన్ లో మ్యాచ్ గెలిచి హుషారుగా ఉన్న టీమిండియా ఇంగ్లాండ్ తో మూడో టెస్టుకు రెడీ అవుతున్నారు. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానం వేదికగా జులై 10న ప్రారంభం కానున్న మ్యాచ్ లో సక్సెస్ కోసం ఇరు జట్లూ తమ ప్లానింగ్స్ కు మెరుగు పెడుతున్నారు. ఎడ్జ్ బాస్టన్ లో ఓడినంత మాత్రాన ఇంగ్లాండ్ ను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రత్యర్థి జట్టు మ్యాచ్ ను హ్యాండిల్ చేసుకుంది. భారత జట్టు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తేనే ఆతిథ్య జట్టుపై మరోసారి పైచేయి సాధించగలదు. అయితే, ఇప్పుడు చర్చంతా భారత్ ఫైనల్ టీమ్ గురించే జరుగుతోంది. లార్డ్స్ మైదానం పేస్ బౌలింగ్ కు అనుకూలిస్తుందనేది అందరికీ తెలిసిన విషయం. కాబట్టి, నలుగురు సీమర్లు, ఒక స్పిన్నర్‌తో భారత్ బరిలోకి దిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు కనబడుతోంది. గత అనుభవాల దృష్ట్యా గంభీర్ గిల్ దీనికే ఓటేసే అవకాశం ఉంది. ఎందుకంటే ఇక్కడ టీమిండియా ఆడిన గత మూడు టెస్టుల్లో రెండిట్లో గెలిచింది. అప్పుడు 4+1 కాంబినేషన్‌తో దిగారు. 2018లో ముగ్గురు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగిన భారత్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. దీంతో టీమిండియా మరోసారి ఇద్దరు స్పిన్నర్లను ఆడించే సాహసం చేయకపోవచ్చు. ఆరుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, నలుగురు పూర్తిస్థాయి పేసర్లు, ఒక స్పిన్ ఆల్ రౌండర్ తో భారత్ ఫైనల్ టీమ్ లో కొన్ని మార్పులు ఉండే అవకాశముంది. ఈ లెక్కన పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ రెడ్డికి ఛాన్స్ దక్కడం అనుమానమే. గత మ్యాచ్ కు విశ్రాంతి తీసుకున్న జస్ ప్రీత్ బుమ్రా ఈ ఫైనల్ టీమ్ లోకి రావడం ఖాయం. తొలి రెండు టెస్టుల్లో పెద్దగా రాణించలేకపోయిన ప్రసిద్ధ్ కృష్ణపై వేటు వేసి అర్ష్‌దీప్ సింగ్ కు అవకాశం ఇవ్వొచ్చు. ఇక, రెండో టెస్టులో అదరగొట్టిన సిరాజ్, ఆకాశ్ దీప్‌లను పక్కనపెట్టే పరిస్థితి లేదు. ఇంగ్లాండ్‌లో ఆడిన అనుభవం ఉన్న ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మరోసారి ఛాన్స్ దక్కడం పక్కా అనిపిస్తుంది. ఇక బ్యాటింగ్ విషయానికొస్తే.. ఆరుగురు స్పెషలిస్టు బ్యాటర్లతో బరిలోకి దిగితే యువ ఆటగాళ్లు అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్‌లో ఒకరు ఈ మ్యాచ్‌లో ఆడటం ఖాయం. అదే జరిగితే కరుణ్ నాయర్ మళ్లీ ఆరో స్థానంలోకి రావొచ్చు. ఎప్పటిలాగే జైస్వాల్, రాహుల్ ఓపెనింగ్ చేయనున్నారు. నాలుగో స్థానంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, తర్వాత రిషభ్ పంత్ వస్తారు. ఒకవేళ నితీశ్‌ను పక్కన పెట్టకూడదు అనుకుంటే.. సుదర్శన్ మరోసారి పెవిలియన్‌కి పరిమితవుతాడు. భారత్ ఫైనల్ టీమ్ అంచనాలు ఎలా ఉన్నాయంటే.. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ లు టీమ్ లోకి తీసుకునేలా కనిపిస్తుంది.




# భారత మహిళల క్రికెట్.. ఐసీసీ ర్యాంకింగ్స్

భారత మహిళల జట్టు ఆల్ రౌండర్ దీప్తి శర్మ ఐసీసీ ర్యాంకింగ్స్ లో తన సత్తా చాటుకుంది. ఇంగ్లాండ్ పర్యటనలో తిప్పేస్తున్న ఆమె టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్ లో కూడా తన ప్రతిభను నిరూపించుకుంది. ఈ క్రమంలో సెకండ్ ప్లేస్ లో దూసుకుపోతుంది. గత ఆరేళ్లుగా టాప్ 10లో ఉంటున్న దీప్తి.. ఒక ర్యాంక్ ను క్రాస్ చేసిన ఇప్పుడు టాప్ 2గా నిలిచింది. అగ్రస్థానంలో ఉన్న పాకిస్థాన్ సదియా ఇక్బాల్ కు, దీప్తికి 8 పాయింట్ల తేడానే ఉంది. టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ఆల్ రౌండర్ కు కెరీర్ లోనే ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం హైలెట్ గా నిలుస్తుంది. అంతేకాకుండా పేసర్ రేణుకా సింగ్ 6లో, రాధా యాదవ్ 18లో, తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి 11 స్థానాలు మెరుగుపరచుకొని 43వ ర్యాంక్ లో కంటిన్యూ అవుతున్నారు. గత కొంత కాలంగా అంతర్జాతీయ క్రికెట్ లో దీప్తి నిలకడగా రాణిస్తోంది. ఈమధ్యే ట్రయాంగిల్ వన్డే సిరీస్ గెలుపొందడంలో కీలక పాత్ర ఆమెదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అనంతరం ఇంగ్లండ్ పర్యటనలో కూడా దీప్తి బ్యాటుతో, బంతితో చెలరేగిపోతోంది. మూడో టీ20లో మూడు వికెట్లు తీసిన భారత స్టార్ టీ20ల్లో తన ర్యాంక్‌ను మెరుగుపరచుకుంది. ఇంగ్లండ్ బౌలర్లలో ఇసీ వాంగ్ 57వ, లారెన్ ఫిలర్ 68వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన టాప్ 5లో చోటు దక్కించుకుంది. ఇంగ్లండ్ గడ్డపై పరుగుల వరద పారిస్తున్న మంధాన మూడో ర్యాంక్ కైవసం చేసుకుంది. మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 12వ స్థానంలో ఉండగా ఈమధ్యే రీఎంట్రీ చేసిన షఫాలీ వర్మ 13, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 15వ స్థానంలో ఉన్నారు. దీంతో వీరి ర్యాంకింగ్స్ పై వారి ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే గతేడాది కన్నా ఈ సారి వారి టాలెంట్ ను ప్రూవ్ చేసుకోవడమే కాకుండా ఆటలోనూ తమ దైన శైలిలో రాణించారు.

# క్రికెట్ కన్నా.. వింబుల్డన్ లోనే ఒత్తిడి: విరాట్

లండన్ లోని సెంటర్ కోర్టులో జకోవిచ్, అలెక్స్ డి మినార్ మధ్య రీసెంట్ గా వింబుల్డన్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ ను విరాట్ కోహ్లీ తన వైఫ్ అనుష్క శర్మతో కలిసి చూశారు. ఈ మ్యాచ్ తర్వాత ఆయన ఓ స్పోర్ట్స్ ఛానల్‌తో మాట్లాడాడు. క్రికెట్ కన్నా.. వింబుల్డన్‌లోనే ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వరల్డ్ కప్ లో టీమిండియా, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ లు ఉన్నప్పుడు ఎంత తీవ్రమైన ఒత్తిడి ఉంటుందో, ప్రతి వింబుల్డన్ మ్యాచులోనూ అంతే స్థాయిలో ఉంటుందని వివరించాడు. ఆడియన్స్ తో కిక్కిరిసిన క్రికెట్ మైదానంలో ఆడటం కంటే.. సెంట్రల్ కోర్టులో వింబుల్డన్ ఆడటమే కాస్త కష్టమన్నాడు. రీసెంట్ గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ ఫస్ట్ ఐపీఎల్ టైటిల్ ను గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయోత్సవం సందర్భంగా బెంగళూరులో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 11 మంది తమ ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన తర్వాత కోహ్లీ మళ్లీ ఇప్పుడే బయట కనిపించాడు. క్రికెట్ లో అభిమానులు ఆటగాళ్లకు దూరంగా ఉంటారు. కేవలం బౌండరీ దగ్గర ఫీల్డింగ్ చేసేవాళ్లే ప్రేక్షకులకు కాస్త దగ్గరగా ఉంటారు. కానీ వింబుల్డన్ లో అలా కాదు. జనాలు మనకు చాలా దగ్గరగా ఉంటారు. ఇది ఒత్తిడిని పెంచుతుంది. ఈ కారణంగానే నాకు టెన్నిస్ ఆటగాళ్లంటే అపారమైన గౌరవం ఉంది. వీళ్లు శారీరకంగా, మానసికంగా తమ ఫిట్‌నెస్ ను కాపాడుకోవడం నిజంగా గ్రేట్. వరల్డ్ కప్ లో ఇండియా, పాకిస్థాన్ మ్యాచుల్లో మాత్రమే కాళ్లు వణికేంత ఒత్తిడి ఉంటుంది. కానీ టెన్నిస్ ఆటగాళ్లు క్వార్టర్ ఫైనల్ నుంచి ఫైనల్ వరకు ఇదే రకమైన ఒత్తిడిని ఎదుర్కొంటారు అని విరాట్ కోహ్లీ అన్నాడు.



# ఆర్సీబీ బ్రాండ్ వాల్యూ ఎంతో తెలుసా?

దాదాపు 18 ఏళ్ల తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీని సొంతం చేసుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూర్ బ్రాండ్ వాల్యూ అమాంతం పెరిగిపోయింది. ఐపీఎల్ 2025 సీజన్ లో విన్నర్ గా నిలిచి తమ చిరకాల కోరికను నిజం చేసుకుంది. ఫైనల్ ఫైట్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి చాంపియన్‌గా అవతరించింది. ఇలా చరిత్ర సృష్టించిన ఆర్సీబీ ఇప్పుడు మరో అరుదైన ఘనతను అందుకుంది. క్యాష్ రిచ్ లీగ్‌లో మోస్ట్ వాల్యుబుల్ టీమ్‌గా రికార్డు సృష్టించింది బెంగళూరు. ఈ లిస్ట్ లో టాప్ పొజిషనల్ లో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ ను కోహ్లీ టీమ్ క్రాస్ చేసేసింది. ఐపీఎల్ లో మోస్ట్ వాల్యుబుల్ టీమ్ గా ఆర్సీబీ నిలిచింది. ఆ జట్టు విలువ రూ.2,256 కోట్లకు చేరుకుంది. గతేడాదితో పోలిస్తే ఆ టీమ్ బ్రాండ్ వాల్యూ 18.5 శాతం పెరగడం హైలెట్ అవుతుంది. అత్యధిక విలువ కలిగిన టీమ్స్ లిస్ట్ లో సెకండ్ ప్లేస్ లో ముంబై ఇండియన్స్. గత సంవత్సరంతో పోలిస్తే ఈ జట్టు విలువ 18.6 శాతం పెరిగింది. ఇంతకుముందు వరకు టాప్‌లో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ మూడో స్థానానికి పడిపోయింది. గతేడాదితో పోలిస్తే ఆ జట్టు బ్రాండ్ వాల్యూ కేవలం 1.7 శాతం మాత్రమే పెరిగింది. బ్రాండ్ వాల్యూ లిస్ట్ లో చెన్నై సూపర్ కింగ్స్ తర్వాతి స్థానాల్లో కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ నిలిచాయి. పంజాబ్ జట్టు అందరి కంటే ఎక్కువగా తమ బ్రాండ్ వాల్యూను పెంచుకుంది. గతేడాదితో పోలిస్తే ఆ టీమ్ విలువ ఈసారి 39.6 శాతం పెరగడం విశేషం. ఇక, ఐపీఎల్ టోర్నీ బ్రాండ్ వాల్యూ 13.8 శాతం పెరిగి 3.9 బిలియన్లు అంటే ఇండియన్ కరెన్సీలో సుమారుగా రూ.32,721 కోట్లుకు చేరుకుంది.






# సౌతాఫ్రికా కెప్టెన్ సెన్సేషనల్ కామెంట్స్

క్రికెట్ టెస్టుల్లో ఆడాలనేది చాలా మంది క్రికెటర్ల డ్రీమ్ గా ఉంటుంది. ఒకవేళ అరంగేట్ర అవకాశం వస్తే అదరగొట్టాలని చూస్తారు. బ్యాటర్లైతే సెంచరీలతో చెలరేగాలని చూస్తారు. డబుల్ సెంచరీ కొడితే వారి ఆనందానికి హద్దులుండవు. ట్రిపుల్ సెంచరీ మార్క్‌ను అందుకుంటే కెరీర్ కంప్లీట్ అయినట్లు భావిస్తారు. ఇక క్వాట్రపుల్ సెంచరీ చేస్తే ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతారు. అయితే సుదీర్ఘ ఫార్మాట్ లో కేవలం వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా మాత్రమే ఈ ఫీట్ సాధించాడు. ఎంతో మంది స్టార్ బ్యాటర్లు దీన్ని తిరగరాయాలని అనుకున్నా దరిదాపుల్లోకి కూడా రాలేకపోయారు. అయితే సౌతాఫ్రికా సారథి వియాన్ ముల్డర్ మాత్రం 400 కొట్టే అవకాశం ఉన్నా వద్దనుకున్నాడు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇది చాలా స్పెషల్ ఇన్నింగ్స్. నిజం చెప్పాలంటే నేను డబుల్ సెంచరీ కొడతానని కూడా ఎప్పుడూ అనుకోలేదు. నాకు అలాంటి డ్రీమ్స్ కూడా లేవు. అలాంటిది ఏకంగా ట్రిపుల్ సెంచరీ బాదడం చాలా సంతోషంగా ఉంది. ఈ నాక్ ద్వారా నా జట్టుకు చాలా ప్రయోజనం చేకూరింది. మ్యాచ్‌ను గెలిచే స్థితికి చేరుకున్నాం. సౌతాఫ్రికా ఆడటం మొదలుపెట్టిన కొత్తలో ఈ స్థాయిలో రాణిస్తానని అనుకోలేదు. అయితే సీనియర్ల నుంచి చాలా విషయాలు నేర్చుకొని నన్ను నేను ఎంతో మలచుకున్నా. దిగ్గజం బ్రియాన్ లారా కోసమే నేను 400 వద్దనుకున్నా. ఆయన రికార్డు చాలా ప్రత్యేకం. అది ఎప్పటికీ అలాగే ఉండిపోవాలి. అందుకే నేను ఇన్నింగ్స్ డిక్లేర్ చేసేశా అని ముల్డర్ రివీల్ చేశాడు. కోచ్ షుక్రీ కోన్రాడ్ తో మాట్లాడానని.. ఆ తర్వాతే 400 వద్దనుకున్నానని ముల్డర్ బయటపెట్టాడు. లారా పేరు మీదే ఆ రికార్డు ఉండాలని, అదే సరైనదని తాను భావించానని తెలిపాడు. కాగా, జింబాబ్వేతో మ్యాచ్‌లో 367 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేశాడు ముల్డర్. 400 కొట్టే చాన్స్ ఉన్నా లారా రికార్డును టచ్ చేయొద్దనే ఉద్దేశంతో వెనక్కి తగ్గాడు. దీంతో అతడిపై క్రికెట్ ప్రపంచం ప్రశంసల వర్షం కురిపిస్తోంది. దిగ్గజాలకు గౌరవం ఇచ్చే ఇలాంటి క్రికెటర్లు చాలా అరుదని.. నువ్వు మా మనసులు గెలిచావ్ అంటూ సౌతాఫ్రికా సారథిని మెచ్చుకుంటున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 625 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది ప్రొటీస్. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే 170 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఫాలో ఆన్‌కు దిగిన ఆ జట్టు రెండో రోజు ఆట ముగిసేసరికి వికెట్ నష్టానికి 51 పరుగులతో ఉంది. ఇక ఈ టెస్ట్ క్రికెట్ లో మిగతా ప్లేయర్స్ కూడా తమదైన శైలిలో ఆటను ముందుకు తీసుకెళ్లారు. ఇక ముల్లర్ విషయానికి వస్తే.. ఆయన కెరీర్ లో ఈ టెస్ట్ మ్యాచ్ మెమరబుల్ గా ఉంటుందని అన్నారు.



## వేల కోట్లు కలెక్ట్ చేస్తున్న
# డైనోసార్లు

హాలీవుడ్ లో కొన్ని ఫ్రాంచైజీలకు క్రేజ్ చాలా ఎక్కువ. స్పైడర్ మ్యాన్, అవెంజర్స్, ఐరన్ మ్యాన్, మమ్మీ లాంటివి ఎగ్జాంపుల్స్ గా చెప్పుకోవచ్చు. వీటికి ఎన్ని సీక్వెన్స్ లు వచ్చినా సరే జనాలు చాలా ఇంట్రెస్టింగ్ గా చూస్తారు. అలాని ప్రతి పార్ట్ లో కొత్త కథేమీ ఉండదు. జస్ట్ ముందు వచ్చిన వాటికి కొన్ని మార్పులు చేసి, యాక్షన్ ఎపిసోడ్లు భారీగా పెట్టి రిలీజ్ చేస్తారు. అదనంగా 3డి, ఐమాక్స్, ఐస్ అంటూ ప్రత్యేకంగా వెర్షన్లు రిలీజ్ చేయడం ద్వారా ఎక్కువ శాతం ఆడియన్స్ ని ఆకట్టుకుంటారు. ప్రస్తుతం జురాసిక్ వరల్డ్ రీ బర్త్ ఇదే పనిలో ఉంది. ఇండియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా మొన్న జూలై 4 రిలీజైన సంగతి తెలిసిందే. నాలుగు రోజులకు గాను ఇండియాలో సుమారు 45 కోట్ల దాకా వసూలు చేసినట్టు ట్రేడ్ రిపోర్ట్. నిజానికి ఇది చాలా పెద్ద మొత్తం. నిన్న సోమవారం వర్కింగ్ డే అయినా కూడా వేరే ఏ సినిమాకు సాధ్యం కాని రీతిలో డీసెంట్ నెంబర్లు దీనికే రికార్డ్ అయ్యాయి. సండేతో పోలిస్తే డెబ్భై శాతం దాకా డ్రాప్ ఉన్నప్పటికీ అనుకున్న దానికన్నా జురాసిక్ వరల్డ్ రీ బర్త్ ఎక్కువ పే చేస్తోంది. మొదటి మూడు రోజులు హంగామా చేసిన కన్నప్ప, రీసెంట్ గా రిలీజ్ అయిన తమ్ముడు కూడా రాకాసి బల్లుల కన్నా చాలా తక్కువ వసూలు చేయడం గమనార్హం. బ్రాడ్ పిట్ ఎఫ్1 కన్నా జురాసిక్ రీ బర్త్ కే ఎక్కువ ఆదరణ దక్కుతున్న వైనం సౌత్ స్టేట్స్ లో ఎక్కువగా కనిపిస్తోంది. నిజానికి జురాసిక్ వరల్డ్ రీ బర్త్ మీద పెద్దగా పాజిటివ్ రివ్యూలు రాలేదు. చూసిందే మళ్ళీ చూపించారనే కామెంట్స్ ఎక్కువగా వచ్చాయి. అయినా ఆడియన్స్ ఒక్కసారి చూడాలని డిసైడైపోయారు. ఫలితంగా ఈ సినిమా వరల్డ్ వైడ్ ఇప్పటిదాకా 322 మిలియన్ డాలర్లు వసూలు చేసిందట. అంటే మన కరెన్సీలో 2765 కోట్లు. అందరూ ఆహా ఓహో అని మెచ్చుకున్నా ఎఫ్1 వసూలు చేసింది కేవలం 293 మిలియన్ డాలర్లు అంటే 2515 కోట్లు. దీన్ని బట్టే రాకాసి బల్లులు జనాన్ని ఎంతగా థియేటర్లకు రప్పించాయో అర్థం చేసుకోవచ్చు. ఈ వారం సూపర్ మ్యాన్ వస్తున్నాడు కాబట్టి డైనోసార్ల దూకుడుకు బ్రేక్ పడే ఛాన్స్ ఉంది.





# NBK111 కోసం ఇద్దరు స్టార్స్

నందమూరి బాలకృష్ణ ప్రజంట్ ఫుల్ జోష్ లో ఉన్నారు. వరుస సక్సెస్ లతో కెరీర్లో దూసుకెళ్తున్న బాలకృష్ణ, బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ సినిమాకు సీక్వెల్ గా అఖండ2 చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ చాలా స్పీడ్ గా జరుగుతుంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా రిలీజ్ కానున్న నేపథ్యంలో షూటింగ్‌ను వేగంగా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అఖండ2 తర్వాత బాలయ్య, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఆల్రెడీ వీరిద్దరూ కలిసి గతంలో వీరసింహా రెడ్డి సినిమా చేశారు. ఆ సినిమా ఆడియన్స్ నుంచి మంచి టాక్ ను తెచ్చుకోవడంతో పాటూ బాక్సాఫీస్ వద్ద కూడా బాగా కలెక్ట్ చేసి ప్రొడ్యూసర్స్ కి మంచి కలెక్షన్స్ తెచ్చిపెట్టింది. వీర సింహా రెడ్డి సినిమా చేస్తున్న టైమ్ లోనే బాలయ్య, గోపీచంద్ తో మరో సినిమా కూడా చేస్తానని మాటిచ్చారు. ఆ మాట ప్రకారమే గోపీచంద్ తో ఇప్పుడు మరో సినిమా చేయబోతున్నారు బాలయ్య. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన అఫిషియల్ అనౌన్స్ మెంట్ కూడా వచ్చింది. బాలకృష్ణ కెరీర్లో 111వ సినిమాగా తెరకెక్కనున్న ఆ మూవీ గురించి రీసెంట్ గా నాట్స్ లో గోపీచంద్ మాట్లాడుతూ ఈ సినిమాలో బాలయ్యను మునుపెన్నడూ చూడని కొత్త యాంగిల్ లో చూపిస్తానని చెప్పి సినిమాపై అంచనాలను పెంచిన సంగతి తెలిసిందే. ఆల్రెడీ మంచి హైప్ తో తెరకెక్కబోయే ఈ సినిమా గురించి ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమాలో కీ రోల్స్ లో యాక్ట్ చేయడానికి డైరెక్టర్ గోపీచంద్ మలినేని ఇద్దరు స్టార్ యాక్టర్స్ తో డిస్కషన్స్ చేస్తున్నారని తెలుస్తోంది. అయితే ఆ నటులెవరనేది తెలియదు కానీ ఈ వార్త మాత్రం సినిమాపై ఉన్న అంచనాలను డబుల్ చేస్తోంది. దీన్ని బట్టి చూస్తుంటే గోపీచంద్ ఈసారి వీరసింహారెడ్డిని మించిన సినిమాను బాలయ్యతో ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

# RC 17 స్క్రిప్ట్ లాక్?

ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ క్రేజ్ తో పాటు, మార్కెట్ కూడా గ్లోబల్ రేంజ్ లో పెరిగిపోయాయి. ఎంతో టైమ్ కేటాయించి, భారీ ఆశలతో స్టార్ డైరెక్టర్ శంకర్ తో గేమ్ ఛేంజర్ చేస్తే ఆ సినిమా దారుణంగా డిజాస్టర్ అయ్యింది. దీంతో ఇప్పుడు రామ్ చరణ్, అతని ఫ్యాన్స్ ప్రజంట్ బుచ్చిబాబు సాన డైరెక్షన్ లో చేస్తున్న పెద్ది సినిమాపైనే తమ హోప్స్ ను పెట్టుకున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాపై అందరికీ మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. ప్రజంట్ పెద్ది షూటింగ్ స్పీడ్ గా జరుగుతుంది. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తుండగా వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది రిలీజ్ కానుంది. అక్టోబర్ నాటికి పెద్ది సినిమాను పూర్తి చేసి నెక్ట్స్ సినిమాను స్టార్ట్ చేయాలని చరణ్ చూస్తున్నారట. పెద్ది మూవీ చరణ్ కెరీర్ లో 16వ సినిమాగా వస్తుంది. దీని తర్వాత చరణ్ తన 17వ సినిమాను డైరెక్టర్ సుకుమార్ తో చేయనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబోలో ఇప్పుడు సినిమా లాక్ అయినట్టు తెలుస్తోంది. దీని కోసం సుకుమార్ ఆల్మోస్ట్ స్క్రిప్ట్ ను పూర్తి చేశారని, అన్నీ చూసుకుని మంచి టైమ్ లో సినిమాను అనౌన్స్ చేయనున్నారని అంటున్నారు. కాగా ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్ లో రంగస్థలం సినిమా వచ్చిన విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో చరణ్ చేసిన రంగస్థలం సినిమా అప్పట్లో ఇండస్ట్రీ హిట్ గా నిలవడంతో పాటూ ఆ సినిమాతో డైరెక్టర్ గా సుకుమార్ కు, హీరోగా రామ్ చరణ్ కు చాలా మంచి ప్రశంసలు కూడా వచ్చాయి. ఈసారి చరణ్ తో సుకుమార్ చేయబోయే సినిమా రంగస్థలాన్ని మించి ఉంటుందనేది టాక్.








## ప్రభాస్ కోసం మిల్క్ బ్యూటీ
# ప్రిపరేషన్?

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ సినిమా ది రాజాసాబ్.. ఇప్పటికే ఎలాంటి అంచనాలు క్రియేట్ చేసిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు మారుతి డైరెక్ట్ చేస్తుండగా ఈ సినిమాని హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు చేశాయి. అయితే, ఈ సినిమా నుంచి ఇప్పుడొక ఇంట్రెస్టింగ్ వార్త సినీ సర్కిల్‌స్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉండనుందని.. దీని కోసం పలువురు హీరోయిన్ల పేర్లు ఫిల్మ్ యూనిట్ పరిశీలిస్తున్న సంగతి తెలిసిందే. కాగా, ఇప్పుడు ఈ సాంగ్ కోసం మిల్కీ బ్యూటీ తమన్నాను ఓకే చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్‌లో స్పెషల్ సాంగ్ అంటే వెంటనే అందరికీ గుర్తుకు వచ్చే పేరు తమన్నా. అంతలా అమ్మడు అక్కడి స్పెషల్ సాంగ్‌స్‌తో క్రేజ్ తెచ్చుకుంది. ఇక తెలుగువారికి ఎంతో పరిచయం ఉన్న తమన్నా, ఇప్పుడు రాజా సాబ్ సినిమా స్పెషల్ సాంగ్‌లో వస్తుందనే వార్తతో మరోసారి ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇక గతంలో ప్రభాస్, తమన్నా రెబల్, బాహుబలి 1, బాహుబలి 2 వంటి సినిమాల్లో కలిసి నటించారు. మరి నిజంగానే తమన్నా రాజాసాబ్ కోసం స్పెషల్ ఎంట్రీ ఇస్తుందేమో చూడాలి.








## రణ్ వీర్ ను విష్ చేయని దీపిక..
# ఎందుకంటే?

రణ్‌వీర్ సింగ్ వయసు ఇప్పుడు అక్షరాలా 40. ఈసారి బర్త్ డేకి అతడు నటించిన కొత్త సినిమా టీజర్ రిలీజ్ అయ్యింది. రణ్ వీర్ లేటెస్ట్ సినిమా ధురంధర్. పాథ్ బ్రేకింగ్ మూవీగా అతడి కెరీర్ లో ప్రత్యేకంగా నిలిచిపోనుందని చాలా చర్చ సాగుతోంది. ధురంధర్ టీజర్ ను రణవీర్ పుట్టినరోజు స్పెషల్ గా విడుదలై సంచలనం సృష్టించింది. సోషల్ మీడియాలో ఇది ఫుల్ ట్రెండింగ్ లో దూసుకుపోతోంది. ధురంధర్ టీజర్ లో రణ్ వీర్ యాక్టింగ్ అండ్ కాస్టుమ్స్, లుక్స్ తో పాటు కంటెంట్ కూడా చాలా సర్ ప్రైజ్ చేస్తుంది. దర్శకుడు ఆదిత్యాధర్ ఈసారి ఒక కొత్త జానర్ లో రణ్ వీర్ ని ప్రజంట్ చేస్తున్నాడని ప్రశంసలు కురుస్తున్నాయి. చాలా మంది బాలీవుడ్ ప్రముఖులు దాని గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి రణ్‌వీర్ కు విషెస్ తెలిపారు. అయితే ఎవరు ఎలా స్పందించినా కానీ, ఈ టీజర్ గురించి కానీ, రణ్ వీర్ గురించి కానీ దీపిక పదుకొనే ఎక్కడా మెన్షన్ చేయలేదు. కనీసం తన సోషల్ మీడియాల్లో టీజర్ ని షేర్ చేయలేదు. అలాగే రణ్ వీర్ కి పుట్టినరోజు విషెస్ కూడా చెప్పలేదు. దీనిపై నెటిజన్లు ఇప్పుడు రచ్చ రచ్చ చేస్తున్నారు. రణ్ వీర్ కి దీపిక కనీసం పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదు. ఈ సినిమా లుక్ గురించి ఎలాంటి పోస్ట్ చేయలేదు.. దీపిక గురించి రణ్వీర్ ప్రతిదీ ఓ రేంజ్ లో వైరల్ చేస్తూ ఎంటర్ టైన్ చేస్తారు. ఆమె తన భర్తను కొంచెమైనా అభినందించాల్సింది.. అంటూ ఒక నెటిజన్ పోస్ట్ ను షేర్ చేశారు. అయితే సోషల్ మీడియాలో అన్నిటినీ పోస్ట్ చేయరని చాలా మంది నెటిజనులు ఈ పోస్ట్ పై విరుచుకుపడ్డారు. మన జీవితాల్లో చాలా విషయాలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేయలేమని కూడా అన్నారు. దీపిక నటించిన ఫైటర్ మూవీ గురించి రణ్ వీర్ ఏదీ పోస్ట్ చేయలేదు.. అలాగని ఎమోషన్ లేదని అంటారా? అంటూ ఒక నెటిజన్ రాసాడు. సోషల్ మీడియాలపై అనవసరంగా ఎక్కువ దృష్టి పెట్టొద్దని కూడా కొందరు కామెంట్ చేశారు. ఇక ధురంధర్ ఫస్ట్ లుక్ ఇప్పటికే ప్రజల్లోకి దూసుకెళ్లింది. దీనికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అందరూ రణ్‌వీర్ యాక్టింగ్ ఎనర్జీని ప్రశంసిస్తున్నారు. ఈ సినిమాలో సారా అర్జున్, సంజయ్ దత్, ఆర్ మాధవన్, అక్షయ్ ఖన్నా లాంటి గ్రేట్ యాక్టర్స్ నటిస్తున్నారు. విక్కీ కౌశల్ నటించిన యూరి: ది సర్జికల్ స్ట్రైక్ సినిమాకి దర్శకత్వం వహించిన ఆదిత్య ధర్ ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. 5 డిసెంబర్ 2025న ఈ సినిమా విడుదల కానుంది.